# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 18 నవంబర్ 2023 : పేజీలు 13


## అత్యుత్తమ పనితీరు కనబరిచినవారికి వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు




కడప మేజర్ న్యూస్ :కడప క్రైమ్: పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో ఇటీవల జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు'ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ముగ్గురు సివిల్, ఒక ఏ.ఆర్ సిబ్బందిని ఎంపిక చేసి అందచేసి జిల్లా పోలీస్ కార్యాలయంలో నగదు రివార్డు, ప్రశంసా పత్రాలను అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలో ఆరేళ్ళ క్రిందట జరిగిన హత్య కేసులో ముద్దాయికి పదేళ్ల జైలు శిక్ష, రూ. 50 వేల జరిమానాను ప్రొద్దుటూరు సెకండ్ ఏ.డి.జె కోర్టు విధించింది. ప్రొద్దుటూరు టూ టౌన్‌లో కోర్టు ప్రాసెస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.రామాంజనేయులు (పి.సి-2812) సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశ పెట్టడంలో కీలక పాత్ర పోషించారు. ఎం.రామాంజనేయులు కు జిల్లా ఎస్.పి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి అభినందించారు. మిగతా 2లో

# భూ సమస్యలకు శాశ్విత పరిష్కారం

### -జేసీ జి. గణేష్ కుమార్

**కడప మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం హక్కుదారులకు స్వేచ్ఛయుత సంపూర్ణ భూహక్కును కల్పించడంతో పాటు కొత్తగా వేలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడం అభినందనీయం అని జిల్లా జేసీ జి. గణేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడులో బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. దళితులకు స్మశాన వాటికలతో పాటు ఇతర పేదలకు భూముల కేటాయింపు పత్రాల్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లా జేసీ గణేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి కొత్తగా 1,818 మంది పేదలకు 2683.65 ఎకరాల అసైన్డ్ భూముల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 20 ఏళ్లు పైబడ్డ అసైన్డ్ భూములను, గ్రామ సర్వీసు ఇనామ్ భూములను, ఎస్సీ కార్పొరేషన్ పంపిణీ చేసిన భూములను సెక్షన్ 22-ఏ నుండి తొలగించి ఈ భూములను సర్వ హక్కులతో క్రయ విక్రయాలకు, రుణాలు పొందడానికి, తనఖా పెట్టుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి, వారసత్వపు ఆస్తిగా అందించడానికి, సొంత ఆస్తిగా అనుభవించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఈడీ డా. హెచ్ వెంకట సుబ్బయ్య, ల్యాండ్స్ సర్వే అధికారులు, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

# నిషేధిత భూములకు సర్వహక్కులు

### - కలెక్టర్ గిరీష పిఎస్




**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని భూములకు ప్రభుత్వం యాజమాన్య హక్కులు కల్పించి భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా, నూజివీడులో పేదలకు భూ పంపిణీ, నిషేధిత భూములకు భూయాజమాన్య హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డితోకలిసి నిషేధిత భూములకు భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా రెవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. భూమిలేని పేదలకు భూమిని అందిస్తూ నిషేధిత భూములపై సర్వహక్కులు కల్పించి పేదరైతుల చిరకాల భూసమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎవరు చేయలేని సాహసోపేత నిర్ణయాన్ని తీసుకుని అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములు, చుక్కల భూములను 22 ఏ జాబితా నుండి తొలగించి పేదల భూములకు భూహక్కుపత్రాలు పంపిణీ చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం భూములకు ఎంతో విలువ ఉందని రైతులు తమ భూములను అమ్ముకోకుండా భవిష్యతరాలకు ఉపయోగించుకోవాలన్నారు. రోజురోజుకు భూముల విలువ పెరుగుతుందే తప్ప భూమి విలువ తగ్గదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. భూములకు సర్వహక్కులు కల్పించడంతో భూములు అమ్ముకొని ఆర్థిక ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దన్నారు. భూ కబ్జాలకు తావు లేకుండా ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమం ద్వారా రైతు భూమికి ఓకే ఎల్ పిఎం నెంబర్ కేటాయించి మీ భూములకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 90 శాతం వరకు భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి మండల స్థాయిలో జగనన్నకు చెబుతా స్పందన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. రాబోయే రోజులలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. గతంలో స్మశాన వాటికలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని నేడు జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో అడిగిన వారందరికీ బరియల్ గ్రౌండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు పేదల ముంగిటకు తీసుకురావడం జరుగుతుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం మిగతా 2లో

# కేసీ ఉపకాలువకు గేటు అమర్చండి సారూ...! : రైతులు

**చెన్నూరు మేజర్ న్యూస్:**కేసి ప్రధాన కాలువ నుండి ఉప కాలువల ద్వారా సాగునీటి విడుదలకు సంబంధించిన తూముల వద్ద గేట్లు అమర్చి నీరు వథా కాకుండా చర్యలు



తీసుకోవాలని పలువురు రైతులు కేసి కాలువ అధికారులను కోరారు. మండలంలోని శివాలపల్లి వద్ద కేసికాలువ నుండి కొక్కరాయ పల్లి వరకు ఉన్న ఉప కాలువకు తూము వద్ద గేట్ లేకపోవడంతో కాలువ నుండి వచ్చిన నీరు వృధాగా పోతుంది.రైతుల పంటలకు ఇబ్బంది లేకుండా ఆరు తడిపంటల కోసమని ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు పెన్నా నుండి కేసి కాలువకు నీరు అందిస్తున్నారు. అయతే తూముల వద్ద గేట్లు లేక కేసి నీరు చాలావరకు వృధాగా పోతోం ది. శివాలపల్లి వద్ద నుండి కొక్కరాయపల్లి వెళ్లే ఉపకాలువల ద్వారా సాగునీరు వదులు తున్న నీరు ప్రధానకాలువవద్ద గేట్ లేకపోవ డంతో వృధాగా పోతున్నాయి.గేట్లు లేకపోవ డంతో కాలువలోని నీరుపొర్లి పొలాల్లో నిలిచింది. ఆరుతడి పంటల కోసం సేద్యం చేసుకోవాలన్న రైతుల అవసరం మేరకు నీటిని ఉపయోగించుకోవాలన్న మిగతా 2లో

## కాంగ్రెస్ పాలనలో కళకళ..

# వైకాపా పాలనలో వెలవెల

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటీలు కాంగ్రెస్ పాలనలో కళకళ లాడగా, వైకాపా పాలనలో వెలవెల లాడుచుండడం శోచనీయమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం వేంపల్లె విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన, ఉన్నత సాంకేతిక విద్యను అందించాలన్న గొప్ప ఆశయంతో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ విశ్వ విద్యాలయాన్ని స్థాపించి కడపజిల్లా మిగతా 2లో



## సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలంలోని పెద్ద కారంపల్లి పంచాయతీ నందు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు శ్రీరామ జయరామ జయజయరామ సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపనకు ముఖ్య అతిథులుగా హాజరైన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా పూలమాలవేసి సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాబు రాజు, కేకే రెడ్డి సుబ్బారెడ్డి పొలిమేరపల్లి సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి వార్డ్ కౌన్సిలర్ నవీన్ శెట్టి వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు మిరియాల సురేఖ గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ హస్తవము ఉమామహేశ్వర్ రెడ్డి పాలగిరి మల్లికార్జున్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హెూం మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

### -పిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య

**పుల్లంపేట మేజర్ న్యూస్ :** అవునపర్తి కొవ్వూరు నియోజకవర్గం దొమ్మేరు గ్రామం దళిత యువకుడు బొంతు మహేంద్ర మృతికి కారణమైన హెూం మంత్రి తేనేటి వనిత వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య డిమాండ్ చేశారు. స్థానిక పుల్లంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత నియోజకవర్గంలో దళితులకు రక్షణ లేదని, రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి దళితులపై దాడులు చేయడం దారుణమని, సంబంధం లేని విషయములో కొవ్వూరు పోలీసులు చిత్రహింసలకు గురిచేసి మహేంద్ర మృతికి కారణమైన వారిని కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు దీనికి కారకులైన ఎస్సై . సీఐ ను .వెంటనే కేసు నమోదు చేయాలి మృతుడు బొంతు మహేందర్ కుటుంబానికి 10 లక్షల రూపాయలు రాష్ట్ర గవర్నమెంట్ వెంటనే చెల్లించాలి. లేని పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రజాసంఘాలు. దళిత సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను చేపడతామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు డ్రాయింగ్ వెయిటింగ్ పరీక్షలు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థి విద్యార్థులకు డ్రాయింగ్ ఎస్సే రైటింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ అధికారి కె. శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులోని గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా దువ్వూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు, శ్రీ శిరిడి సాయి హై స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ ఎస్సే రైటింగ్ పోటీ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి మంచి ఉన్నత చదువులకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.



## అదనపు కోట రేషన్ బియ్యం పంపిణీ

**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రశాంతి నగర్ సచివాలయం పరిధిలో నెలవారీ రేషన్ బియ్యం పంపకంలో కొన్ని కుటుంబాలకు బియ్యం తక్కువ రావడంతో వై.ఎస్.మనోహర్ రెడ్డి ,మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ ఆదేశాలతో ఎమ్మార్వో ,స్టేట్ సివిల్ సప్లిస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి చొరవతో ఆదనపు బియ్యం కోటాను విడుదల చేయించి ప్రజలకు పంపిణీ చేశారు.అదనపు బియ్యం కోటా పంపిణితో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జె.సి.ఎస్.ఇంచార్జి చంద్రమౌళి,కన్వీనర్ మధుసూదరెడ్డి,కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి, ఆర్.ఐ. సుజిత్, వాలంటీర్,గృహసారధి పాల్గొన్నారు.



## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని ఎస్సి బాలుర బాలికల వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెను ప్రకారం పిల్లలకు ఆహారం వడ్డించాలని ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ విద్యాసామాగ్రి పాఠ్యపుస్తకాలు అన్ని అందించారా లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఆడపిల్లలు పరిశుభ్రంగా పాటించాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యను అభ్యసించవచ్చు అన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు ట్యూటర్ల ద్వారా ప్రత్యేక తరగతులు వహిస్తామని విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డెన్లు శ్రీనివాస్, రమేష్ సావిత్రి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యుత్తమ పనితీరు కనబరిచినవారికి వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు

**(మొదటి పేజీ తరువాయి)**కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గ జిల్లా రాయపురం గ్రామానికి చెందిన ఓ మహిళను గుర్తించి వారి కుటుంబీకులకు అప్పగించడంతో కీలక పాత్ర పోషించిన ముద్దనూరు పి.ఎస్ కానిస్టేబుల్ ఎన్.వాణి (డబ్ల్యూ. పి.సి-3459) ని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు. హత్య కేసులో ముద్దాయిని అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన బద్వేలు పి.ఎస్ కానిస్టేబుల్ డి.నరసింహులు (పి.సి-3032) ను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు. ఏ.ఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి.నాగేశ్వర రావు ఏ.ఆర్ హెచ్.సి - 2434) జనరల్ డ్యూటీ లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి విధులనైనా నిజాయితీ, క్రమశిక్షణతో నిర్వహిస్తూ ఉన్నతాధికారుల వద్ద ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ నాగేశ్వర రావు ప్రతిభను గుర్తించి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు ను అందచేసి అభినందించారు.

## కేసి ఉపకాలువకు గేటు అమర్చండి సారూ...! : రైతులు

**(మొదటి పేజీ తరువాయి)**గేట్ అమర్చకపో వడంతో నీరు పంట పొలాలను ముంచెత్తుతుందని రైతులు తెలిపారు.రైతులు కొంత నీరు వాడుకోగా మిగిలిన ఆ నీరు వృథాగా పోతోంది.ఈ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాల్లో రైతులు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన లాభం లేకపోయిం దని రైతులు ఆవేదన చెందుతున్నారు. సమావేశాల్లో చెప్పినప్పుడు సరే అని అంటున్నారే తప్ప రైతుల సమస్యలను పట్టించుకున్న వారే లేరని వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తూముల వద్ద గేట్లు అమర్చి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## వైకాపా పాలనలో వెలవెల

**(మొదటి పేజీ తరువాయి)**పులివెందుల నియోజకవర్గం ఇడుపులపాయలో, కృష్ణాజిల్లా నూజివీడులో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేసిందని వివరించారు. తర్వాత టిడిపి ప్రభుత్వం శ్రీకాకుళంలో, ఒంగోలులో మరో రెండు ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేసిందన్నారు. వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చే వరకు ట్రిపుల్ ఐటీలకు నిధులు పుష్కలంగా వచ్చేవన్నారు. దురదృష్టవశాత్తు జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సకాలంలో సరిపడా నిధులు విడుదల కాని కారణంగా నిర్వహణ లోపంతో వెలవెలా పోతున్నాయన్నారు. ప్రత్యేకించి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి అటవీ ప్రాంతంలో ఉన్నందున విష సర్పాలు, అడవి జంతువులు క్యాంపస్ లోకి వస్తుంటాయని, ఈనెల 16 వ తేదీన కొత్త క్యాంపస్ లోని బాలుర హాస్టళ్ -2 లోకి పెద్ద కొండచిలువ వచ్చి మంచం కింద చుట్టుకోందన్నారు. సకాలంలో విద్యార్థులు కనుక్కొని అటవీ అధికారులకు చెప్పడంతో ప్రమాదం నుండి బయటకు వచ్చారు. లేకపోతే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదన్నారు. మరుగుదొడ్లు, స్నానపుగదులు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. క్యాంపస్ లో అంత చెత్త చెదారంతో గడ్డితో నిండి ఉన్నాయన్నారు. కొన్ని చోట్ల ఇంటర్నెట్ పని చేయడం లేదన్నారు. తరుచుగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, విద్యార్థుల పట్ల మేనమామగా ఉంటానంటున్న జగన్ శకుని మామగా, కంసమామగా మారడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రీ, రాఘవయ్య తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిషేధిత భూములకు సర్వహక్కులు

**(మొదటి పేజీ తరువాయి)**చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... ఇది పేదలకు సంబంధించిన కార్యక్రమం ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని భూములకు యాజమాన్య హక్కులు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా నిషేధిత భూములకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడం ఎంతో శుభ పరిణామమన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా 20,24,709 మంది పేదలకు లబ్ధి చేకూరుస్తూ 35,44,866 ఎకరాలలో పేదలకు భూ పంపిణీ... ఆ భూములపై సర్వహక్కులు కల్పించడం జరుగుతోందన్నారు. దేశంలో మొదటిసారిగా అనేక రకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో వైయస్సార్ జగనన్న అశ్విత భూహక్కు మరియు భూరక్ష కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు విడతల్లో 4 వేల గ్రామాలలో 42.6 లక్షల ఎకరాలలో రీసర్వే పూర్తి చేసి17.53 లక్షల మంది రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని పేదల ముఖంలో చిరునవ్వులు చూడాలనే ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల మత ప్రాంత భేదాలు లేకుండా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో 2100 మంది లబ్ధిదారులకు గాను3000.84 ఎకరాల నిషేధిత భూములకు సంబంధించి భూ యాజమాన్య హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, తహసిల్దార్ ప్రేమంత్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వెలుగు ప్రత్యేక పాఠశాల నందు నేషనల్ ఎపిలెప్సీ డే

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మరియు నేషనల్ ట్రస్ట్ ఆదేశాల మేరకు నేషనల్ ఎపిలెప్సీ డేని అన్నమయ్య జిల్లా,మదనపల్లె మండలం,కోళ్ళబైలు పంచాయతీ,అమ్మచెరువు మిట్ట నందు గల మన వెలుగు సంస్థలో వెలుగు చిన్నారులు మధ్య జరుపుకున్నారు.శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వెలుగు సిబ్బంది ఎం.స్వీటీ మరియు విజయకుమారిలు మాట్లాడుతూ నేషనల్ ఎపిలెప్సీ డే అనేది మూర్ఛ పరిస్థితి మరియు ఈ వ్యాధి బారిన పడిన వ్యక్తులు,కుటుంబాలు మరియు సంఘాలపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పించడానికి ఏటా నవంబర్ 17న భారతదేశంలో నిర్వహించే జాతీయ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమమని తెలిపారు.మెదడు సంకేతాలలో అవాంతరాల కారణంగా రోగికి స్పృహ ఉండదని,ప్రవర్తన మారుతుందని,అలాగే శరీరం,భావోద్వేగాలు మొదలైన వాటిపై నియంత్రణ వీరికి ఉండదన్నారు.ఈ వ్యాధి కారణంగా రోగి జీవితం మొత్తం ప్రభావితమవుతుందని వ్యాధి గురించి జనాలకు చాలా తక్కువగా తెలుసునని,అందుకే మూర్ఛ దినోత్సవం సందర్భంగా జనాలకు దీనిపై అవగాహన కల్పిస్తుంటారని తెలిపారు.వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లాడుతూ మూర్ఛ యొక్క లక్షణాలు, మూర్ఛ వచ్చిన వారికి ఎలాంటి చికిత్స అవసరమని తెలిపారు. అనంతరం వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మూర్ఛ వ్యాధిని ఎలా నిర్ధారించుకోవాలి, ఎటువంటి మందులు వాడాలని వెలుగు చిన్నారులకు వివరించారు మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న వారిని వేదికపైకి పిలిచి,వారిలోని నైపుణ్యాలను,వారు మూర్ఛ భారిన పడినప్పుడు ఎలా కోలుకుంటారని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.



## ములకలచెరువుకు చేరిన హనుమాన్ చాలీసా ప్రచార రథం



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రం లో శుక్రవారం హనుమాన్ చాలీసా ప్రచార రథం తిరుపతి తిరుమల దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహించి తలపెట్టిన కోటిహను మాన్ చాలీసా పారాయణ మహాయాగ్యం ప్రచార రథం ములకలచెరువులోని పిటిఎం రోడ్, కదిరి రోడ్డు తదితర వీధుల్లో భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రచార రథం వద్దకు వచ్చిన భక్తులకు లాకెట్ల వితరణ చేశారు .హనుమాన్ చాలీసా పఠనం దీక్ష గురించి వివరించారు. వీధులలో మహిళలు పెద్ద ఎత్తున స్వామివారికి పూలు పళ్ళతో హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గంగాద్రప్ప స్వామి, రవీంద్ర, ఆంజనేయులు , బంగి శ్రీరాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ల దొంగలకు రెండేళ్ల జైలు శిక్ష

**-దోషులు ఇద్దరు కర్ణాటక వాసులు...**

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**స్కూటర్లను దొంగలిస్తున్న కర్ణాటక వాసులకు శుక్రవారం మదనపల్లి ఏడిజె కోర్టు జడ్జి అబ్రహం రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించి మదనపల్లి ఏపీపీ జనార్ధన్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా, బంగారు పేటకు చెందిన షేక్ ఫైరోజు (35), బంగారప్ప(27) లు మదనపల్లి లోని 1టౌన్, 2టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం బైకులను గత ఏడాది చోరీ చేశారు. ఈ కేసులో నిందితులను ఇద్దరిని అప్పటి టూ టౌన్ ఎస్సై చంద్రమోహన్ అరెస్టుచేయగా ఇన్నాళ్లు కోర్టులో కేసు నడిచింది. కోర్టు పూర్వాపరాలను విచారించిన పిదప, నిందితులు ఇద్దరిపై నేరం రుజువు కావడంతో రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్షతోపాటు 2000 రూపాయల అపరాధ విధిస్తూ ఏ డీజె కొట్టు న్యాయమూర్తి అబ్రహం తీర్పు చెప్పారు. 2000 కట్టని యెడల మరో రెండు నెలల పాటు అదనపు జైలు శిక్ష చేయాలని తీర్పులో పేర్కొన్నట్లు తెలిపారు. దోషులను ఇద్దరికి శిక్ష పడిన వెంటనే కోర్టు సిబ్బంది మరియు పోలీసులు నిందితులను స్థానిక సబ్ జైలుకు తరలించారు.

## అతి వేగం తెచ్చిన అనర్థం...

**-బస్సులో నుంచి పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు..**

**-బాధితుల్లో డిపిఆర్ఓ ఫోటోగ్రాఫర్...**



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** అతివేగం తెచ్చిన అనర్థానికి ప్రమాదవశాత్తు బస్సులో నుంచి కింద పడి ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. కురబలకోట మండలంలో శుక్రవారం జరిగిన ఘటనపై బాధితుల కుటుంబీకులు, ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లి గాంధీపురం లో ఉంటున్న మల్లికార్జున (30) అన్నమయ్య జిల్లా రాయచోటి పబ్లిక్ రిలేషన్ ఆఫీసు ఫోటోగ్రాఫర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో విధులకు వెళ్లేందుకు రోజు మాదిరిగానే శుక్రవారం కూడా పుంగనూరు నుండి కడపకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎక్కాడు. బస్సు రాయచోటికి వెళుతుండగా మార్గమధ్యంలోని కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని సర్కారు తోపు వద్ద జాతీయ రహదారుల పనులు జరుగుతున్న చోట గుంతలలో బస్సు వేగంగా వెళ్లడంతో బస్సులో కూర్చుని ఉన్న ప్రయాణికుడు మల్లికార్జున అతనితోపాటు మరో ప్రయాణికుడు రాయచోటికి చెందిన శరత్ కుమార్ 21 ఉన్నటువంటి బస్సులో నుంచి కింద పడి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ బాధితులను స్థానికులు వెంటనే 108 వాహనములో చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించి తిరుపతి రుయా ఆస్పత్రికి వెళ్లాలని మల్లికార్జున కు సూచించారు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చంద్రబాబుతోనే ఏపీ ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం మదనపల్లి పట్టణంలోని 1 మరియు 2వ వార్డులలో మదనపల్లె నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి తీసుకెళ్లడం జరిగింది.ఇందులో భాగంగా ప్రజలకు,మహిళలకు తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ హామీలుగా ఇస్తున్న పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం,వారి కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి అందజేశారు కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు చలపతి నాయుడు,మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,యూనిట్ ఇంచార్జి యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బూత్ ఇంచార్జి మల్లికార్జున,కంచెర్ల మల్లికార్జున నాయుడు,బొమ్మిశెట్టి పురుషోత్తం,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంలో శనివారం 33/11 కెవి,సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో వున్న సబ్ స్టేషన్ నందు మెయింటెనెన్స్ మరియు పెయింటింగ్ పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈస్ట్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రెడ్డి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ పరిధిలో వున్న గాంధీబోర్డు,మునిసిపల్ ఆఫీస్,బర్మా వీధి,శేషమహల్మోతీనగర్, నెమలీ నగర్,నెహ్రూ బజార్,కమ్మవీధి,ఈశ్వరమ్మ కాలనీ,కమ్మగడ్డ వీధి,సిటీయం రోడ్డు,పుంగనూరు రోడ్డులోని విద్యుత్ వినియోగదారులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉన్నందు వలన విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగామదనపల్లి ఎపిఎస్పీడిసియల్ ఈస్ట్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రెడ్డి కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఏపీలోనూ కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేయాలి

**- ఏపీ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాపన్న రాయల్**

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల తెలంగాణలో ప్రవేశపెట్టనున్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తరహా లోనే ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపి వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాపన్న రాయల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న మేనిఫెస్టోలోని పలు అంశాలను ఆయన వెల్లడించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామీణ వైద్యులకు కూడా గుర్తింపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షనీయమన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారన్నారు. అనంతరం జీవో కూడా ఇచ్చారన్నారు. వైయస్ మరణానంతరం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాత టిడిపి ప్రభుత్వం ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం జీవో గురించి పట్టించుకోలేదన్నారు. ఇదే విషయాన్ని తాము ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున అప్పటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్ కు వివరించామన్నారు. తాము అధికారంలోకి రాగానే ఆర్.ఎం.పి వైద్యులను విలేజ్ క్లినిక్ లలో నియమిస్తామని పలు సందర్భాల్లో జగన్ అనేకసార్లు హామీ ఇచ్చారన్నారు. ఆర్ఎంపి లకు ఐడి కార్డులు ఇస్తామని కాంగ్రెస్ భరోసా కల్పించడం శుభపరిణామన్నారు అంటే ఆర్ఎంపీ పనితనానికి గౌరవము లభిస్తుందన్నారు. ఇదే విషయాన్ని తాము ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని. ఆయన కూడా మా విన్నపానికి స్పందించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరహాలో ఏపీలోనూ ఆర్ఎంపి వైద్యులకు గుర్తింపు కార్డులు అందజేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కరువు విలయతాండవం - నిమ్మకు నీరెత్తని రాష్ట్ర ప్రభుత్వం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తీవ్ర వర్షాభావంతో రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని,దీంతో వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలసలు పోతున్నారని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.మదనపల్లి పట్టణం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఏపీలో ఎన్నడు లేనివిధంగా తీవ్ర వర్షాభావంతో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. వర్షాకాలంలో సరైన వర్షాలు లేక సాగు చేసిన పంటలు ఎండిపోయాయని,రాష్ట్రంలో 482 మండలాలలో కరువు ఏర్పడితే,కరువు పరిస్థితుల ను తక్కువగా చూపి కేంద్రానికి నివేదికలు పంపడం జరిగిందని ఆరోపించారు.దీంతో వ్యవసాయ కూలీలు వలసలు పోతున్నారన్నారని, కర్నూలు జిల్లాలో కూలీల వలసలు అధికంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం కరవు ను దృష్టిలో ఉంచుకొని రైతులకు పశుగ్రాసాన్ని అందించాలని,వరి పంట నష్టపోయిన ఒక రైతుకు ఒక ఎకరానికి 50 వేల రూపాయలు ఇవ్వాలని,ఇన్ పుట్ సబ్సిడీ మంజూరు చేయాలని,ఉపాధి హామీపథకాన్ని వెంటనే ప్రారంభించి కూలీల వలసలను అరికట్టాలని,ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు మాట్లాడుతూ నాడు-నేడు క్రింద పాఠశాలల్లో అభివృద్ధి అటకెక్కిందని దుయ్యబట్టారు.ఇసుక దోపిడీ తో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక వీధిన పడ్డారని,భవన నిర్మాణ పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులు సైతం బిల్లులు మంజూరుకాక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు బద్దెల రాజన్న, శ్రీరామ వినోద్ కుమార్,వేణు,హరి,సోమశేఖర్ పాల్గొన్నారు.

## మురుగునీరు ఫుల్ - పారిశుద్ధ్య చర్యలు నిల్

**- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులు - ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



**వేముల మేజర్ న్యూస్:**పులివెందుల నియోజకవర్గం వేముల మండలం పెద్ద జూటూరు పంచాయతీ పరిధిలోని కుప్పగుట్టపల్లి గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. గ్రామం నడిబొడ్డున నెలల తరబడి మురుగునీరు నిల్వ ఉండడం గ్రామస్తులను ఆవేదనకు గురిచేస్తుంది. ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులకు విన్నవించినా వారు ఏమాత్రం ఖాదరు చేయకపోవడం ప్రజా పరిపాలన నిర్లక్ష్యానికి నిలువెత్తు దర్పణం పడుతుంది. కుప్పగుట్టపల్లి గ్రామంలో సుమారు 15 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గ్రామం నడిబొడ్డున మురుగునీరు ఉంది. ఈ మార్గం గుండా ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లాల్సి ఉంది. అయితే నీరు ప్రవహించడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. మురుగునీరు నిల్వ ఉంటే వివిధ రోగాలు ప్రబలుతాయి అన్న విషయం అధికారులకు తెలియనిది ఏమీ కాదు. కానీ అధికారులు కూడా పట్టించుకోకపోవడం తమ కర్మ అంటూ గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ మురుగునీరు ప్రవహించే దారిలో నడవాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తోందన్నారు మురుగునీటి వల్ల ఆటంకం వల్ల కనీసం ఆలయం వరకు కూడా వెళ్లలేకున్నామన్నారు. చిన్న గ్రామమనో లేక ఎవరు ఎటు పోతే నాకేంటి అన్న అధికారుల అహంభావమో తెలియదు కానీ గ్రామంలో మురుగు నీటి వల్ల మాత్రం కష్టాలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు నెలల తరబడి ఇలాగే ఉంటే పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు ప్రస్తుతం వర్షాకాలం కూడా ప్రారంభమైందన్నారు మురుగునీటికి తోడు వర్షపు నీరు తోడైతే తమ పరిస్థితి మరింత అగమ్య గోచరంగా ఉంటుందని వారు వెల్లడించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామంలో మురుగునీటి నివారణ కోసం మెరుగైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సైన్స్ తోనే అభివృద్ధి.

**జమ్మలమడుగు మేనేజర్ న్యూస్:**రాష్ట్ర వ్యాప్త సైన్స్ చెకుమికి సంబరాల్లో భాగంగా జమ్మలమడుగు పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ నందు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర గీతాంజలి హై స్కూల్ కరస్పాండెంట్ శేషారెడ్డి జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి మహేష్ నాయుడు లు చెకుముకి సైన్స్ ప్రశ్నాపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయంగా సైన్స్ పరంగా ఆలోచన చేయాలి అన్నారు నేటి సమాజంలో చాలామంది విశ్వాసాలతో మూఢనమ్మకాలతో కొనసాగుతున్నారు కాబట్టి



విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రశ్నించాలి సైన్స్ పరంగా ఆలోచించాలి దేశ అభివృద్ధి చెందాలంటే అది సైన్స్ తోనే సాధ్యమని అన్నారు. పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్ష జమ్మలమడుగు నియోజకవర్గం వ్యాప్తంగా ఐదువేల మంది విద్యార్థులు పరీక్ష రాశారు. గెలుపొందిన వారికి బహుమతులు ఇస్తారు.

## భవన కార్మికుడు ఆత్మహత్య

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**ఉరి వేసుకుని భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషాదకర సంఘటన మదనపల్లి మండలంలో శుక్రవారం కలకలం రేపింది. ఇందుకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు తాలూకా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్త వారి పల్లి పంచాయతీ, గుడిసివారి పల్లి కు చెందిన దంపతులు వినయ్ కుమార్, ప్రేమకల ఒక గానొక కుమారుడు ఏం పేరు మీ ఇంటి పేరు మీ ఇంటి పేరు శెట్టిపల్లి సుశాంత్ (19) భవన కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి రావడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపం చెందిన సుశాంత్ ఇంట్లోకి వెళ్లి బోల్డింగ్ కమ్మికి చీరతో ఉరివేసుకుని బలవన్మరణం చెందాడు. ఒకగాని ఒక బెట్టే ఇక లేడు అని తెలియడంతో ఆ తల్లిదండ్రులు గుండెలు పాదుకుంటూ ఇక మాకు దిక్కెవరంటూ విలపించడం, చూపరుల హృదయాలను కలిసివేసింది. సమాచారం అందుకున్న మదనపల్లి తాలూకా పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చడానికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## కలెక్టర్‌ను కలిసిన పార్లమెంట్ కార్యాలయ సహాయ సెక్షన్ అధికారులు

**రాయచోటి, మేజర్‌న్యూస్:** భారత్ దర్శన్ లో భాగంగా భారతదేశ పార్లమెంట్ కార్యాలయ సహాయ సెక్షన్ అధికారులు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శిరీష పిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. భారత రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ కార్యాలయం నుంచి శిక్షణలో ఉన్న సహాయ సెక్షన్ అధికారులు (ఇందిరా దుబే, ప్రకాష్, మనోజ్ కుమార్, తదితరులు) అన్నమయ్య జిల్లాను భారత్ దర్శన్ లో భాగంగా సందర్శించారు. ఈనెల 14 తేదీ నుంచి 17 వరకు వారు అన్నమయ్య జిల్లాలో పలు ప్రాంతాలను సందర్శించి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై లబ్ధిదారులతో మాట్లాడి లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్‌తో వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయని, లబ్ధిదారులందరూ సంతృప్తికరంగా ఉన్నారని కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు అక్షరాలకు పుట్టినిల్లు



**కలికిరి మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు అక్షరాలకు పుట్టినిల్లు అని ప్రముఖ కవి, ఎస్వీయూ పాలకమండలి విశ్రాంత సభ్యులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్ అన్నారు. స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నయనారు మధుబాల ఆదేశాల మేరకు కలికిరి గ్రంథాలయ అధికారి విజయకుమార్ అధ్యక్షతన కవి సమ్మేళనం గణం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేంపల్లి అబ్దుల్ ఖాదర్ మరియు మురళీధర్ రాజు హాజరై వారి కవితలతో అందరిని ఆకట్టుకున్నారు. కవి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు అక్షరాలకు పుట్టిన ఇల్లులు అని గ్రంథాలయ సామ్రాజ్యం లో పుస్తకాలు ఒక నాటి బంగారు, రత్నాలు అని, విద్యార్థి మేధస్సు ను వికాశింపజేసే దివ్వెలు అని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు, తెలుగు ఉపాధ్యాయురాలు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో పార్వతి దేవి



**వల్లూరు మేజర్ న్యూస్:**కార్తీక మాసం మొదటి శుక్రవారం సందర్భంగా మండల పరిధిలోని వల్లూరులో వెలసిన శ్రీ భవాని ఈశ్వర చెన్నకే స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఇక్కడ కొలువై ఉన్న శ్రీ భవానీ దేవి అమ్మవారు పార్వతీదేవి అలంకారంలో పూజలు నిర్వహించారు, కార్తీక మాసం సందర్భంగా స్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరుగుతాయి, ఈ కార్తీకమాసంలో మహిళలు ఎంతో విశిష్టతగా దేవాలయం వద్ద దీపాలు వెలిగించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది మంగళ గౌరీ అమ్మవారికి పూజలు చేస్తే సౌభాగ్యంతో పాటు ఎదురయ్యే కష్టాలు తీరుతాయని మహిళా భక్తుల నమ్మకం అలాగే ఈశ్వర అనుగ్రహంతో కార్తీకమాసంలో మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం..

## బాలసదనం తనిఖీ

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బాలసదనంను ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సదనంలోని పిల్లల హాజరు పట్టి, దస్త్రాలు పరిశీలించారు. చిన్నారుల పడకగది, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించారు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ ఎలా చూసుకుంటున్నారు, పనులు ఏమైనా చెబుతున్నారా అని ఆరా తీశారు.పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని బాలసదనం సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో బాలసదనం సిబ్బంది చెల్లమ్మ, అంగన్వాడి సూపర్వైజర్లు దాద్బి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు లోకానికి వెలుగు వాకిళ్ళు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం ఉదయం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. బాలల కథలు, దేశనాయకుల పుస్తకాలు , వేమన, సుమతీశతక పుస్త కాలు,పొడుపు కథలు, సామెతలు పుస్తకాలు, బాల సాహిత్యం. మొదలగునవి ప్రదర్శనలో వుంచారు. స్కూలవిద్యార్థులు పుస్తకాలను ఆసక్తి తిలకించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, విశ్రాంత తెలుగుపండితుడు వెంకటేశు విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ శ్రీనివాసుల రెడ్డి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే శెట్టిపల్లె

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మైదుకూరులో ఈ నెల 20న జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వి వి స్వామి కళ్యాణమండపం నందు శుక్రవారం సామాజిక సాధికార బస్సు యాత్రపై వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రజలందరూ సాధికార సమావే శానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ లబ్ధిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త సామాజిక బస్సు యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో



మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ జయచంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, మాజీ ఎంపీపీ జెర్రీ నడిపి ఓబయ్య యాదవ్, వైకాపా నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, వీరారెడ్డి, పద్మనాభరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,న్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, శాసనసభ వ్యవహారాల సమన్వయ కర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, రెవెన్యూ,ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదు అయిన కేసుల్లో జాప్యాన్నినివారించి సత్వర న్యాయం అందించాల న్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారని ఎఫ్ఐఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు.ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్షపాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. ఈ సమీక్షలో రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డీఓలు రంగస్వామి, మురళిలు, రామకృష్ణరెడ్డి, డిఎస్పీలు మహబూబ్ బాషా, కేశప్ప, వివన్ కే చైతన్య, ఎస్సి ఎస్టీ సెల్ డీఎస్పీ సుధాకర్, సాంఘిక సంక్షేమ శాఖ మరియు సాధికారికత జిల్లా అధికారి జాకీర్ హుస్సేన్, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి అబ్సలోమ్, జిల్లా నిఘా కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జె.సి పర్హాన్ అహమ్మద్**



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**సమస్యల పరిష్కారానికే మండల స్థాయి స్పందన కార్యక్రమాల ను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని రాయచోటి ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పర్హాన్ అహమ్మద్ లు అన్నారు.శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో జగనన్న కు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమానికి వారు ఇరువురు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నియోజక వర్గంలో మూడు మండలలలో పూర్తి అయిందన్నారు.చుక్కల భూములకు హక్కులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.అసైన్మెంట్ కమిటీల మొదటి విడత పూర్తి అయ్యిందని, రెండవ విడత కూడా త్వరలో ప్రారంభం అవుతుందన్నారు.ప్రభుత్వం సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థలు తీసుకువచ్చి ప్రజల చెంతకే పాలన ను తీసుకువచ్చారని, అక్కడా పరిష్కారం కానీ సమస్యలుపై మండల కేంద్రంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ల సమక్షంలో జరిగే జగనన్న కు చెబుదాం కార్యక్రమాలు జరుగుచున్నాయన్నారు. రైతుల విషయంలో ఎక్కడ కూడా లంచం అనే మాట వినపడకూడదని రెవెన్యూ సిబ్బందిని ఆయన హెచ్చరించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ పర్హాన్ అహ్మద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్నకు చెబుదామనే కార్యక్రమాన్ని చేపడుతుందని, లక్కిరెడ్డి పల్లెలో రైతుల భూముల సమస్యలు ఉన్నట్లు తన వద్దకు వచ్చిందని మరొక రోజు ప్రత్యేకంగా లక్కిరెడ్డిపల్లిలో క్యాంపు ఏర్పాటు చేసి రైతుల సమస్యలపై పరిష్కారానికి చరోచూపేందుకు తాను అందుబాటులో ఉంటానని అన్నారు. మండల వ్యాప్తంగా 82 ఫిర్యాదులు వచ్చాయని, వచ్చిన ఫిర్యాదులు వారి వారి కార్యాలయాలకు చేర్చి పరిష్కారానికి కృషి చేస్తానాన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు , మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- కలెక్టర్ వి.విజయ్ రామారాజు**

**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** సచివాలయ భవన నిర్మాణాలతో పాటు.. ప్రాధాన్యత రంగాలకు సంబందించిన అన్ని రకాల భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామారాజు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో సచివాలయాల పరిధిలో జరుగుతున్న ప్రయారిటీ బిల్డింగ్ నిర్మాణ పనుల పురోగతిపై పీఆర్ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్.. సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్మిస్తున్న సచివాలయ భవనాలు, కేటగిరీ–2 క్రింద చేపట్టిన బిఎంసియూలు, డిజిటల్ లైబ్రరీలు తదితర బిల్డింగుల నిర్మాణాల విషయంలో కుడా అలసత్వం వశిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సచివాలయాల పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులను ఎక్కడా కూడా పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా సచివాలయ భవన నిర్మాణ పనుల్లో.. జాప్యం జరుగుతోందని, పనుల నిర్వహణలో వెనకబడిన మండల ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై జిల్లా కాలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో.. చేసిన పనులకు సంబంధించి... బిల్లుల అప్ లోడ్ విషయంలో ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పనుల నిర్వహణలో ఏ వారానికి ఆ వారం పురోగతి కనిపించాలన్నారు. ఈ పనులను.. సంబందిత ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ.. నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్.ఈ. శ్రీనివాసుల రెడ్డి, పీఆర్ ఈఈ, డిఈ లు రామచంద్రా రెడ్డి, శ్యాం సుందర్ రాజు, ఏఈలు సంబందిత మండల ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల వెల్లువ

## రూ.21కోట్ల 33లక్షల 16వేల 432రూపాయలు లబ్ధి - రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి




**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఏ ప్రభుత్వం హయాంలో లేని విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల వెల్లువగా అందాయని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి తెలిపారు. మండలంలోని బొగ్గిడివారి పల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం జగనన్నే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సంక్షేమ పథకాల డ్యాష్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సచివాలయాలు లేనప్పుడు ఏదైనా తెలుసు కోవాలంటే కడపకు లేదా మండలానికి వెళ్లే పరిస్థితి ఉండేదని నేడు సచివాలయాల్లోనే ప్రజలకు అన్ని పనులు జరుగుతున్నాయన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, కాపు నేస్తం, వైఎస్ఆర్ చేయూత తదితర ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామపంచాయతీకి ఎంతవరకు లబ్ది చేకూరుతుందో వివరిస్తూ బొగ్గిడివారిపల్లి గ్రామపంచాయతీకి డిబిడి, నాన్ డిబిటి ద్వారా లబ్ధిదారులకు దాదాపు రూ.21కోట్ల 33లక్షల 16వేల 432రూపాయలు లబ్ది చేకూరిందన్నారు. కాబట్టి మళ్లీ మళ్లీ జగనే అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలోని పలువురు ఆయా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులకు ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, జేసీఎస్ ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, బొగ్గిడివారిపల్లి సర్పంచ్ చంద్రకళ, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్పిపి నాయకులు శోభన్ రెడ్డి, బొగ్గిడి శివరామిరెడ్డి రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కెవి సుబ్బయ్య, జ్యోతి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాబ్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పని కల్పిస్తాం...

## ఏపీవో నారాయణస్వామి


ఉపాధి కూలీలకు సూచనలు ఇస్తున్న ఏపీవో

**ములకలచెరువు , మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపల్లి గ్రామంలో శుక్రవారం ఏపీవో నారాయణస్వామి ఎస్సీ ఎస్టీ కాలనీలో ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబానికి100 రోజుల పని కల్పిస్తుంది. దీని ద్వారా సంవత్సరానికి 27200/- రూపాయలు ఉపాధి పొందే అవకాశం ఉంది, అయితే కూలీల చేసే పని పరిమాణంబట్టివేతనం లభిస్తుంది అని అన్నారు. మరి ముఖ్యంగా గ్రామాలలో ఎస్సి,ఎస్టికుటుంబాలవారు ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్ధవంతంగా ఉపయోగించికొని వీరి జీవనోపాధి పెంపొందించుకోవాలని ఎపిఓ నారాయణస్వామితెలిపారు.ఫీల్డ్‌అసిస్టెంట్‌శివశంకర్‌ఉపాధికూలీలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల విశిష్టతను కొనియాడేలా అలరించిన కవి సమ్మేళనం..



**కడప మేజర్‌న్యూస్ :** కడప జిల్లా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవలు నాల్గవ రోజున సాయంత్రం బహుభాష కవి సమ్మేళనంను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమముకు సభాధ్యక్షులుగా ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వరరెడ్డి, ఈ కార్యక్రమములో తెలుగు , సంస్కృతం , ఉర్దూ భాషలలో తమ కవితలను వినిపించడం జరిగింది, కవితల్లో అన్నిటింటి కంటే మానవత్వమే మిన్న అంటూ కవితల్లో తెలుగు, ఉర్దూ గజల్స్ , రూపంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంకు హాజరైన వ్యక్తుల హృదయాలను గెలుచుకోవడం జరిగినది. ఈ కార్యక్రమములో దాదాపు 20 మందికి పైగా కవులు పాల్గొనడం జరిగింది, ముఖ్య అతిథులుగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి డాక్టర్ వల్లూరు బ్రాహ్మయ్య, లయన్ పద్మప్రియ చంద్రరెడ్డి ఉపాధ్యక్షులు లయన్స్ క్లబ్ ఆఫ్ కడప వారు పాల్గొనడం జరిగినది.వక్తృత్వ పోటీలకు విశేష స్పందన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవల నాల్గవ రోజున విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహిచడం జరిగినది. ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు నేను చదివిన మంచి పుస్తకం 8 ,9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు పుస్తకం దాని విలువ ఏమిటి 6,7 విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు అనే అంశాల మీద 20 స్కూల్స్ నుండి 154 మంది విద్యార్థులువక్తృత్వ పోటీలకు హాజరు కావడం జరిగినది, విజేతలకు 19వ తేదిన బహుమతులుప్రధానం చేయబడున అని అన్నారు, ఈ కార్యక్రమములో, అరుణ, రజని , పుష్పరాజు ,డిప్యూటీలైబ్రేరియన్స్ పవన్ , బాబ్జి , సుబ్రమణ్యం , సురేష్ , నవాబ్ జాన్ , జేమ్స్ శ్రీనివాసులు , శేకర్,రమణ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# వీరభద్రస్వామి ఆలయంలో రాహుకాల పూజలు



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కార్యనిర్వాహణాధికారి రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు శంకరయ్య స్వాములవారు భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో, నిమ్మకాయ, దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజ విశిష్టతను భక్తులకు వివరించి, భక్తులందరికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పేదల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## అందించిన సంక్షేమమే అండగా నిలుస్తుంది - ప్రభుత్వ పథకాలు అన్ని పేదల ఇంటి వద్దకే

## చట్టానికి ఎవరు అతీతులు కారు - ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను నవరత్నాల తో కూడిన వినూత్న పథకాలను ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేయడం జరుగుతుందని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలన్నీ పేదల ముంగిటకే చేరుతున్నాయని ముఖ్యమంత్రి అందిస్తున్నటువంటి సంక్షేమమే రానున్న కాలంలో ప్రభుత్వానికి మరొకసారి అండదండగా నిలుస్తాయని, చట్టాలకు వ్యతిరేకంగా ఎటువంటి చర్యలకు పాల్పడిన వారు చట్ట పరిధిలో శిక్షార్హులు అవుతారని నిబంధనల ప్రకారమే పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అందులో ఎటువంటి అనుమానం లేదని ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పత్రికలతో ముఖాముఖిగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో పేదలకు ఏ పథకంఅందాలన్న జన్మభూమి కమిటీలను ప్రజలు ప్రసన్నం చేసుకోవాల్సిన పరిస్థితులు ఉండేవని, అలాకాకుండా నేడు ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన పేద ప్రజల ఇంటి ముంగిటకే అందించేటువంటి కార్యక్రమాలను వైసిపి ప్రభుత్వం చేపడుతోందని అదేవిధంగా అధిక సంఖ్యలో నిధులను వెచ్చిస్తూ నవరత్నాల వంటి వినూత్న పథకాలతో ఆరోగ్యం, విద్య, సొంత ఇంటి కల, రైతు సంక్షేమం అన్ని వర్గాల అభ్యున్నతికీ దోహదపడే విధంగా సంక్షేమ చర్యలు వాటన్నిటికీ మించి అదే రీతిలో అభివృద్ధి పనులు చోటు చేసుకుంటున్నాయని, వాటిలో భాగంగానే ప్రజల అవసరాలను తీర్చేందుకు దేశానికే ఆదర్శప్రాయంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ఎటువంటి మధ్యవర్తి నాయకుని ప్రమేయం లేకుండానే అర్హత గల వారికి అడిగి మరి సంక్షేమాన్ని అందించడం జరుగుతుందని, ఈ మూడు సంవత్సర కాలంలో వచ్చినటువంటి మార్పును ప్రజల్లోకి తీసుకు వెళుతూ రానున్న కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవసరాన్ని, ప్రభుత్వ ఉద్దేశాలను నిర్ణయాలను ఆచరణాత్మక వైఖరిని, ప్రభుత్వ సంకల్పాన్ని ప్రజలకు వివరించేందుకు గడపగడప కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఉదాహరణకు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వివిధ సచివాలయాలు అయినటువంటి పెద్ద కొండప్ప కాలనీ నందు సుమారు 48 కోట్లు, అంకాలమ్మపేట 20 కోట్లు, రాజీవ్ నగర్ కాలనీ 30 కోట్లు, భాకరాపురం 53 కోట్లు, వెంకటాపురం 24 కోట్లు, పెద్ద రంగాపురం 24కోట్లు,తోకూడినసంక్షేమాన్ని ప్రజలకు అందించిన మాట అక్షరాల నిత్య సత్యమని, ఇది కేవలం పులివెందులమున్సిపాలిటీపరిధిలోని కొన్ని సచివాలయాల విషయమే అని, ఇదే రీతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం కొరకు ఖర్చు పెట్టిన మొత్తాలు అనంతమని తెలియజేస్తూ, వీటన్నింటిని పరిగణలోకి తీసుకుంటే రానున్న కాలంలో రాష్ట్రానికి మరియు ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవసరం ఎంతైనా ఉన్నదన్న నగ్న సత్యాలు తేట తెల్లమవుతాయని ఏపీ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి తెలియజేశారు.

# జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని అసత్యప్రచారం ఆపండి

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లాపీలేరు మండలం జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని వైసీపీ నాయకులు వలంటీర్ ల చేత వేలిముద్రలు,వెకిలి చేష్టలు అసత్యప్రచారం మానుకోవాలని,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులపై శుక్రవారం మండిపడ్డారు.ఆయన కలకడ పట్టణం టీడీపీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు,భూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంఛార్జ్ లతో ఓటర్ లిస్ట్ ముసాయిదా గురించి వివరించారు.ఆయన మాట్లాడుతూ వలంటీర్ల చేత ఆధార్ కార్డులు సేకరించి వేలి ముద్రలు పెట్టిస్తూ మసిపూసి మారేడు కాయచేయడం, ప్రజలకు మభ్యపెట్టడం చూస్తుంటే జగన్ పిచ్చి తారా స్థాయికి చేరిందని ఇలాంటి అసత్యప్రచారంతో మరోసారి మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ పథకాలనుక్షేత్రస్థాయిలోప్రజల్లోకి తీసుకోవెళ్లాలని సూచించారు. టీడీపీ నాయకులు,కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

గ్రంథాలయం అధికారిని డి వెంకటేశ్వరమ్మ..



**వల్లూరు మేజర్ న్యూస్ :** 56వ జాతీయ గ్రంథాలయ వారస్తవాలను నిర్వహించిన వల్లూరు మండల శాఖ గ్రంథాలయం అధికారిని డి వెంకటేశ్వరమ్మ, వల్లూరు మండల పరిధిలోని వల్లూరు జడ్పీహెచ్ హై స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయులు డాక్టర్ కె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు జగదీష్ కుమార్ ల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో 46 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

# రబిలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** 2023 - 24 సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన సందర్భంగా రైతులు ప్రత్యామ్నాయపటలు సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి అధ్యక్షతన జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ రబీ2023-34 సంవత్సరంలో తీవ్ర వర్షాభావం ఏర్పడిందని, వర్షాభావ కారణంచేత రైతులు వేరుశనగ, వరి సాగు చేయలేక పోయినందున వాటికి ప్రత్యామ్నాయంగా పెసలు, అలసందలు, పొద్దుతిరుగుడు వంటి పంటలు సాగు చేయాలన్నారు. వేరుశనగ పంట డిసెంబర్ 30వ తేదీ వరకు విత్తుకునే అవకాశం ఉందని కెవికె శాస్త్రవేత్త తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో ఎరువు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, వ్యవసాయాధికారులు వాటిని రైతులకు సక్రమంగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో యూరియా, డి ఏ పి, పొటాషియం, సూపర్ ఫాస్ఫేట్ కలిపి మొత్తం15483 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువుల కొరత ఎక్కడా లేదని తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులందరూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. 2023-24 రబి సీజన్లో వ్యవసాయ ప్రణాళికను పక్కాగా అమలు చేసి రబి సీజన్‌కిసంబంధించివిత్తనాలు, ఎరువుల సరఫరాలో సమస్యలు లేకుండా చూడాలని, ఆర్బికేల ద్వారా రైతులకు కావాల్సిన సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు అందించి జిల్లాలో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే రైతు భరోసా కేంద్రాలలో ఎరువుల లభ్యత తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. రైతుల కోసం సలహా మండలి సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన అంశాలన్ని క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే సమావేశానికికల్లా పరి ష్కరించాలని, అధికారులకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులు బోద శేషావలి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్ సెలక్షన్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : పట్టణంలో శుక్రవారం బుడుగుంటపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రాష్ట్రస్థాయిలో జరుగుతున్న 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ బేస్ బాల్, టోర్నమెంట్ సెలక్షన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని 13 జిల్లాల నుండి విచ్చేసిన విద్యార్థి విద్యార్థినీలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ,క్రీడా పోటీలను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ హేమన వర్మ, సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున,ఎక్స్ సర్పంచ్, శ్రీధర్ రెడ్డి, గంగయ్య, సూర్యప్రకాష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగేంద్ర రాజు, శ్రీను, కడప జిల్లా ఆర్ఐఓ రమణ రాజు,అబ్సర్వర్, శారదమ్మా,జయరాజు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరసింహ మూర్తి, ఎం పి టీ సులు, సర్పంచ్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజన మహిళపై దాడులు అరికట్టాలి

### - బిజెపి ఎస్సీ మోర్చా వీడియో మేకల ఆంజనేయులు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో దళిత గిరిజన మహిళలపై దాడులుతూర్పు గోదావరి జిల్లా దొమ్మేరులో అరికట్టాలని వైయస్ఆర్సీపీ పార్టీ ఫ్లెక్స్ చించివేషాడంటూ దళిత యువకుడు బొంత మహేంద్రను పోలీసులు నిర్బంధించడంతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన బిజెపి యస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు పట్టణం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కూడా తూర్పు గోదావరి జిల్లాలోననే ఎమ్మెల్సీ అనంత భాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అత్యంత కిరాతకంగా చంపి వారి ఇంటికి పార్సల్ పంపించిన సంఘటన కోకొల్లలు జగన్మోహన్ రెడ్డి అధికారం వచ్చిన తర్వాత దళిత,గిరిజన మరియు మహిళల పైన దాడులు అధికమయ్యాయని యస్సీ, ఎస్టీ బీసీ మరియు మైనారిటీ కులాల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడే ఎస్సీ,ఎస్టీ, బీసీమరియు మైనార్టీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేయడం చాల అన్యాయమని అదే విధంగా దళితులకు చెందిన దాదాపు 26 సంక్షేమ పథకాలను రద్దు చేసిన దుర్మార్గ ప్రభుత్వము ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వమని తక్షణమే బాధిత కుటుంబానికి ఆదుకోని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెవిటి నాగరాజు, ఓరుగంటి పెద్దులయ్య,కారపాకుల రాజశేఖర్,సుధాకర్,గణేష్,చంటి, అరవింద్, వినయ్,బన్నీ,రాజు తదితరులు పాల్గొన్నారు

# లారీ ఢీకొని మహిళ మృతి



**బద్వేలు రూరల్ మేజర్‌న్యూస్:** బద్వేలుచెన్నంపల్లెవద్ద రోడ్డు దాటుతున్న వెంకటసుబ్బమ్మ అనే మహిళ పైకి దూసుకెళ్లిన లారీ అక్కడికి అక్కడే మృతి చెందిన మహిళఈ మధ్యకాలంలో వెంకట సుబ్బమ్మ భర్త అనారోగ్యంతో మృతి తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాదలుగా మిగిలిన ఇద్దరు పిల్లలు

# మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన




**పెద్ద తిప్పసముద్రం ,మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల నిరోధంపై పెద్దతిప్ప సముద్రం ఎస్ఇబి సిఐ మల్లిక శుక్రవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లిక మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలకు విద్యా ర్థులు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో పడి జీవితాలు పాడు చేసుకోవద్దని, మత్తులో నేరాలు చేసి సమాజంలో నేరస్తులుగా మారవద్దని డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట ప్రకారం హెరాయిన్, కొకైన్, గంజాయి,నాటు సారా లాంటి,మత్తు పదార్థాలు వాడడంతో మనిషి మెదడుపై మత్తు ప్రభావంతో ఆలోచనా శక్తి నశించి యువత నేరాలు బాట పడుతున్నారన్నారు. కొందరు యువతని కావాలని తప్పుదోవ పట్టిస్తు న్నారన్నారు. అలాంటి చెడు దారుల్లో ఉండక సరైన మార్గంలో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శశ పాఠశాల ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయబృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బేస్ బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎన్నికైన సుండుపల్లె విద్యార్థి



**సుండుపల్లె మేజర్‌న్యూస్:** ఈనెల 151617వ తేదీలలో గుంటూరు జిల్లాలోని జడ్పీహెచ్ఎస్ వీనిగండ్ల ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్ జిల్లాల బేస్బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుండుపల్లె విద్యార్థి నాగేశ్వర అండర్ 17 విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు అనగా జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక కావడం జరిగింది జాతీయ స్థాయిపోటీలకుఎన్నిక అయ్యేటట్లు కృషిచేసిన ఫిజికల్‌డైరెక్టర్ రవీంద్రనాథ్ రాజుని ,నాగేశ్వరనుప్రధానోపాధ్యాయులుజయన్న ఉపాధ్యాయ బృందం అందరూ అభినందించారు

# రైల్వే కోడూరు గ్రంథాలయంలో కవి సమ్మేళనం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం లో 56వ జాతీయ గ్రంథాలయాల య వారోత్సవాల సందర్భంగా రైల్వేకోడూరు శాఖ గ్రంథాలయము లో గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎం హై స్కూల్ నుండి వచ్చిన విద్యార్థులు కు కౌలైన బి రాజగోపాల్ ఉపాధ్యాయులు ఒక పద్యమును భావ యుక్తముగా పాడి వాటి యొక్క అర్థములు వివరించారు .పిదప వెంకట సుబ్బయ్య పాట ద్వారా వివరించారు. తదుపరి కవులైన వంటి వారికి శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి చంద్రయ్య, తిరుపాలు, వాసు శంకరయ్య , శర్మ , బ్రహ్మానందం రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న బొజ్జ రోషన్న



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధి గిరి నగర్ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం ఇన్చార్జి అభ్యర్థి బొజ్జ రోషన్న పలు కుటుంబాలను కలిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చాక వచ్చే పథకాలను బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ అనే నినాదంతో ప్రజలకు చేరువఅవుతామనిఆయన తెలిపారు పోరుమామిళ్ల మండల టిడిపి అధ్యక్షులు నగిరి భైరవ రంగసముద్రం ఇన్చార్జి సుబ్బారావు బొజ్జ రాజగోపాల్ బి చిన్నయ్య వల్తాటి దానం దాసరి పల్లె రమేష్ బి గోపన్న ముండ్లపాటి గురప్ప కమలాపురం ప్రభాకర్ బి కిషోర్ మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి బద్వేల్ నియోజకవర్గ కో-కన్వీనర్‌గా పండరి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణానికి చెందిన. పల్లెం శెట్టి పండరిని బద్వేల్ నియోజకవర్గ కో కన్వీనర్ గాఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పల్లంశెట్టి పండరి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా. మండల నాయకుడిగా, జిల్లా నాయకుడిగా, నేను బాధ్యతలు నిర్వర్తించినందుకునాసేవలను గుర్తించి బిజెపి బద్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్‌గా నియమించినందుకుభారతీయజనతాపార్టీరాష్ట్ర అధ్యక్షురాలుశ్రీమతి దగ్గుపాటి పురందరేశ్వరి కి ,జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డికి ,జిల్లా అసెంబ్లీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నాకు అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా పార్టీ కోసం బద్వేల్ నియోజకవర్గప్రజల సమస్యల కోసం అంకితభావంతో పనిచేస్తానని పండరి తెలిపారు

# పేదలకు అండగా నిలవాలన్నదే లక్ష్యం

### హక్కుల పరిరక్షణే ధ్యేయం – జాతీయ చైర్మన్ కాసల కోనయ్య..



**కడప మేజర్‌న్యూస్ :** తమ హక్కులను తెలుసు కోలేక నిర్లక్ష్యానికి గురౌతున్న పేద బడుగు బలహీన వర్గాల పేదలకు అండగా నిలవాలన్నదే తమ లక్ష్యమని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం ఫ్రూ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కాసల కోనయ్య అన్నారు, గురువారం స్థానిక అక్కాయపల్లెలోని ఓ ప్రయివేటు పాఠశాల లో సంఘం జిల్లా చైర్మన్ కానగల సుబ్బరామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోనయ్య మాట్లాడారు నేటికీ దేశంలో అణగారిన వర్గాల హక్కులు కాలరాయబడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు, ఎక్కడైతే హక్కులు ఉల్లంఘించబడ తాయో అక్కడ తాము నిలబడి మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని చెప్పారు, దేశంలో 28 రాష్ట్రాల్లో తమ సంఘం వ్యాపించి ఉందన్నారు, ప్రతి ఒక్కరూ తమ హక్కులు తెలుసుకొంటేనే ప్రగతి పథంలో పయనిస్తారని చెప్పారు, 112 దేశాల్లో ఆహారం కొరత తీవ్రంగా ఉందని అందులో మన దేశం చాలా వెనుక బడి ఉందన్నారు, 60 కోట్ల మంది ప్రజలకు ఇప్పటికీ ఆహారం అందడం లేదని మండిపడ్డారు తమ సంఘంలో ఎంతో మంది మేధావులు, అనేక మంది రిటైర్డ్ ఉన్నతాధికారులు ఉన్నారని చెప్పారు, రాష్ట్ర మీడియా విభాగం చైర్మన్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నేటికీ దేశ ప్రజలు పేదరికంలో మగ్గి పోతున్నారని వాపోయారు, ప్రజలకు హక్కులను తెలియజెప్పి అవగాహన కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు, అణగారి పోతున్న హక్కు లను కాపాడటం ప్రతి ఒక్కరీ భాధ్యత అన్నారు, కడప జిల్లా చైర్మన్ కానగల సుబ్బరామయ్య మాట్లాడుతూ అసోసియేషన్ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి హక్కుల కోసం పోరాటం చేస్తామని చెప్పారు, జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తామని చెప్పారు, తమ సంఘం కులాలకు, మతాలకు అతీతంగా పని చేస్తుందని మానవ హక్కుల పరిరక్షణే సంఘం ముఖ్య ఉద్దేశ్యమ న్నారు, ఇందులో రాయలసీమ రీజనల్ అబ్జర్వర్ గా పోతురాజు లోకేష్, పులివెందుల మీడియా చైర్మన్ గా జీవన్ రెడ్డిని ఎన్నుకొని నియా మక పత్రాలు అందజేశారు, ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక విభాగం చైర్మన్ టి ఓబులేసు, రాయలసీమ మీడియా విభాగం చైర్మన్ జి రాఘవ, రీజనల్ వైస్ చైర్మన్ ఎన్ సురేష్ బాబు, జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ జాకీర్ బాషా, జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ గౌస్ మొహియుద్దీన్, పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్‌గా పర్లపాడు గౌరీ శంకర్



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటిపురందరేశ్వరి రాష్ట్రంలో ఉన్న అన్ని అసెంబ్లీల కన్వీనర్, కో కన్వీనర్ల పదవుల వివరాలను వెల్లడించారు. అందులో భాగంగా ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ గా పర్లపాడు గౌరీ శంకర్ ను నియమించారు. ఈ సందర్భంగా గౌరీశంకర్‌మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో గత 15 సంవ త్సరాలుగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని ఇవ్వడం జరిగిందని, ఈ పదవిని తనకు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరికి జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డికి జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రదీప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి ఉంది

### అందుకే బాండ్ పత్రాలు ఇస్తున్నాం – టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మునిసిపాలిటీ పరిధిలోని నాగలకట్ట వీధిలోని బూతు నెంబర్ 124లో జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ పరిశీలకులు రామకృష్ణ భవిష్యత్తుకు గ్యారంటీ హామీ పత్రాలను(బాండ్) లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూర్చేలా సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారు. ఇందులో మహిళలకు,రైతులకు, నిరు ద్యోగులకు, పిల్లలను స్కూల్స్ కు పంపే తల్లుల కొరకు పథకాలు ప్రవేశ పెట్టారు. ఆ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరుతుందని ఒక పత్రం మీద(బాండ్) రాసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేస్తున్నాము అంటే చంద్రబాబు చిత్తశుద్ధి ఏంటనేది ప్రజలు గ్రహించి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీని వాసులు, బూత్ ఇంచార్జ్ మోహన్,సురేష్,నాగరాజు, విశ్వనాథ్, సుధీర్ రెడ్డి, వెంకటకృష్ణయ్య,బాలాజీ,జయచంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్కీ డిప్ ద్వారా బహుమతులు

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ పులివెందుల డిపో పులివెందుల –కడప పల్లెవెలుగు సర్వసులు లో ప్రయాణం చేసి 1.11.23,15.11.23 రోజులకుగాను లక్కీ డ్రా ద్వారా వచ్చిన ముగ్గురు ప్రభావతి–వేంపల్లి, దేవదత్తం–అలవలపాడు, ప్రభావతి–వీరపునా యునిపల్లి. వీరికిశ్రీలక్ష్మివెంకటేశ్వరమెడికల్స్‌డాక్టర్‌చంద్రలేఖ , మధుమేహ వ్యాధి నిపుణు రాలువారిఆర్థికసౌజన్యం ద్వారా బహుమతులు ఇచ్చి వారిని అభినందించారు.



# చిత్రలేఖనం పోటీలకు విశేష స్పందన



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని సత్రం బడిలో శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని లైబ్రేరియన్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమ తులను అందజేస్తామని కిరణ్ ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పులి శ్రీనివాసులుకు ఘన సన్మానం



**పీలేరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యకులుగా పులి శ్రీనివాసులు ఎన్నికైన పీలేరు ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో ఆయనను దుస్సాలవాతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగమైన "పే బాక్ టు సొసైటీ" అనే నినాదంతో ముందుకు వెళుతూ గిరిజన యానాదుల జీవిత సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ అంబేద్కర్ ఆశ యాలను ఆచ రిస్తూ తనకొచ్చిన సంపాదనలో ప్రతినెలా తన యానాది జాతి కోసం ఖర్చు చేస్తూ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అలు పెరుగని పోరాటం చేస్తున్న పులి శ్రీనివాసులు భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత స్థాయి పదవులు అలంకరించి గిరిజన యానాది బ్రతుకులలో వెలు గులు నింపి అభినవ అంబేద్కర్ గా తన జీవితాన్ని తన జాతి కోసం కృషి చేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మాలమహ నాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో – కన్వీనర్ వి.సీ.కే పార్టీ జాయింట్ సెక్రె టరీ పాలకుంటశ్రీని వాసులు, గిరి జనరాష్ట్ర సమైక్య పీలేరు నియోజక వర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్,కార్పెంటర్స్ అసోసియేషన్ రాష్ట్రకార్య నిర్వాహకకార్యదర్శి పి.ఎస్ కుమారచారి, పీలేరు మండల కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్, పీలేరు ముస్లిమ్ జే.ఏ.సి నాయకులు షేక్ అమీరుల్లా, దారుస్సలాం వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు షేక్ బోదెషా,బాస్ జిల్లా నాయ కులు ముల్లంగి క్రిష్ణయ్య,మండల నాయకులు శివ కుమార్, మాల మహానాడుసీనియర్‌నాయకులు రామాపురపు ద్వా రక,మండలప్రచారకార్యదర్శి దప్పేపల్లి అనంద్, కార్యవర్గసభ్యులుగుండ్లూరూ నాగేంద్ర బాబు, జాతీయ అంబేద్కర్ సేవా సంఘం జిల్లా అధికార ప్రతినిధిమచ్చరెడ్డయ్య, జిల్లా వ్యవసాయ అధ్యక్షులు దప్పేపల్లి సురేంద్ర, ఇంకా అనేకమంది వివిధ ఎస్సీ/ఎస్టీ/బి.సి/మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సంద ర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు గ్రంథాలయనిర్వాహకులుకె.హరికృష్ణఆధ్వర్యంలోచిత్రలేఖన పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీల్లో దాదాపు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే నవంబర్18న శనివారం 8వ,9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచ నపోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ చిత్రలేఖన పోటీలను మండల విద్యాశాఖధికారిగంగిరెడ్డిపరిశీలించారు. ఈపోటీలనిర్వహణలోప్రధానోపా ధ్యా యులుఏ.పద్మనాభం,డ్రాయింగ్‌టీచర్‌వెంకటేశ్వర్లు,క్రాప్‌టీచర్ రంగా నాయ కులు,టీచర్లువెంకటసుబ్బయ్య,శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# చిత్రలేఖనం పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్థి వహీద

**కాశినాయన మేజర్‌న్యూస్ :**
ఇటీవలకడపలోబాలోత్సవకమిటీ నిర్వహించిన జిల్లా స్థాయిచిత్రలేఖనంపోటీలలో విజేతగా నిలి చిన రెడ్డి కొట్టాల ప్రాథమి కోన్నత పాఠశాల ఐదవ తరగతి విద్యార్థిని వహీదప్రతిభగల విద్యార్థిని అనిఎం.ఇ.ఓ. నిర్మల, సర్పంచ్ మూల గుర్రమ్మ అన్నారు. ఎం.ఈ.ఓ నిర్మల శుక్రవారం రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా బాలోత్సవ్ విజేత వహీదాకు బహుమతులు అందించి, అభినందిం చారు. ఈమెకు గైడ్‌గా వ్యవహరించి, కడపకు తీసుకొని పోయి చిత్రలేఖనం పోటీలలో పాల్గొనేలా శిక్షణ నిచ్చిన సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత పరిమళ జ్యోతిని మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందిం చారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ నిర్మల మాట్లాడుతూ విద్య తోనే విద్యా ర్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిం చగలర న్నారు. స్వామి వివేకానంద, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం తదితర మహా నుభావులను ఆదర్శంగా తీసుకొనిచక్కగాచదివి గొప్పవారు కావా ల న్నారు. విద్యార్థుల సామర్థ్యా లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలలో పాల్గొనేలా ఉపాధ్యాయుల వద్దశిక్షణ పొంది వహీదాలా పాఠశా లకు, మండ లానికి మంచి



పేరు తేవాలన్నారు. తమ పాఠశాల విద్యార్థిని వహీదానుబహుమతులిచ్చిప్రోత్స హించిన ఎం.ఇ. ఓ.నిర్మలను ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు రవీంద్రబాబు, దాదా పీర్,వాకా చంద్రశేఖర్, సురేష్‌కుమార్,జ్యోతిమహేష్ కుమార్, పరిమళ జ్యోతి,విజయలక్ష్మివిద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి ఎస్ బి. అంజాత్ బాషా



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మండలంలోని వనిపెంట గ్రామంలో నూతనంగా 40 లక్షల రూపాయల తో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులుఎస్ బి. అంజాత్ బాషా ,మైదుకూరు శాసన సభ్యులుశెట్టిపల్లె రఘురామిరెడ్డి,మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి సమన్వయకర్తశెట్టిపల్లె నాగిరెడ్డి,ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులుఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి,రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్, షైక్ గౌస్ లాజం,వనిపెంటగ్రామ సర్పంచ్,గౌస్ లాజం, కడపజిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీ నాదస్తగిరి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ పరిధిలో ని ప్రజా ప్రతి నిధులు,మండలవై.యస్.ఆర్.సిపి నాయకులు,కార్యకర్తలుగ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# రాష్ట్ర స్థాయి క్రీడలకు చిట్వేలి ఆతిథ్యం

క్రీడా పోటీలకు సర్వం సిద్ధమంటున్న ఎస్. జి. ఎఫ్. ఐ జిల్లా సెక్రెటరీ వసంత వెల్లడి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 కబడ్డీ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు చిట్వేల్‌జిల్లాపరిస్థితిఉన్నత పాఠశాల ఆదిత్యామీస్తున్న సంగతి తెలిసిన విషయమే శనివారం సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమయ్య క్రీడా పోటీలకు కొరముట్ల శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరవుతారని చిట్వేల్ మండల ప్రజలకు 18,19, 20వ తేదీలు చిట్వేల్ చరిత్రలో గుర్తుండిపోయే రోజులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం దాదాపు శ్రీకాకుళం మొదలుకొని చిత్తూరు జిల్లా వరకు క్రీడాకారుల హాజరవుతున్న సందర్భంలో చిట్వేలు ప్రతిష్టను రాష్ట్రస్థాయిలో ఉన్నతంగా తెలపాల్సిన సందర్భం ప్రతి ఒక చిట్వేలి మండలంలో ఉన్న ఉద్యోగస్తులు వ్యాపారులు సమాజ సేవకులు రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరి పైన ఉందిఎస్ జి ఎఫ్ ఐ అన్నమయ్య జిల్లా సెక్రెటరీ వసంత మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఆతిథ్యానికి చిట్వేలు సర్వం సిద్ధంగా ఉందని ఇక్కడ స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చిట్వేలి లో ప్రభుత్వ అధికారులు స్థానిక యువత సహకారం చాలా గొప్పగా ఉందని క్రీడా పోటీల విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌వ్యాయామఉపాధ్యాయులుడేవిడ్, సుహాసిని, నరసింహ, షబ్బీర్ ఉపాధ్యాయుల పశువులరాజ శేఖర్,దుర్గరాజుచిట్వేలిసమాజసేవకులు ఇంతియాజ్ పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు

## అభివృద్ధి జరగాలంటే టిడిపి పార్టీతోనే

ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ..



**కమలాపురం మేజర్ న్యూస్ :** అధికారంలోకి టిడిపి పార్టీ వస్తేనే అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ఇబ్బందులు ఉండవని కడప పార్లమెంటు టిడిపి మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా అన్నారు, శుక్రవారం కమలాపురం పట్టణంలోని 16వ బూతులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు, గతంలో కూడా చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన అందించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి చేశారన్నారు, ఇలాంటి నాయకుడిని గెలిపించుకుంటే ప్రజలకు మంచి జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో కాపు నాయకుడు దాదిరామయ్య, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మెరిన్ ప్రసాద్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

## మున్సిపల్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డికి ప్రశంసల వెల్లువ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలో జరుగుతున్నటువంటి మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి డిసెంబర్ లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం నందు మున్సిపల్ కార్యాలయం నందుపాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డిఅధ్యక్షతన మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సంబంధిత విషయాలపై దిశ నిర్దేశాన్ని చేశారు వాటిలో భాగంగా డిసెంబర్ నెలలో ముఖ్యమంత్రి పర్యటన ఉండేటువంటి నేపథ్యంలో నాటికి పట్టణములో అభివృద్ధి పనులన్నీ పూర్తిచేసిముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలకుసిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డికి ఐఏఎస్ వచ్చిన సందర్భముగా మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి , మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ మునిసిపల్ సిబ్బంది తో ఘనంగా సన్మానము చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సంక్షేమం, అభివృద్ధి కావాలంటే ప్రజలు సైకిల్ కు ఓటు వేయండి

మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** సంక్షేమం, అభివృద్ధి కావాలంటే ప్రజలు సైకిల్ కు ఓటు వేయండి మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 15వరోజు అమృతానగర్ ఫేస్ -2 లో ఇంటింటా తెలుగుదేశంపార్టీ మానిపెస్టోను ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షే మమే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీ మాని పెస్టోలోని పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. సంక్షేమం అభివృద్ధి చేయాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబుని ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక మహిళా నాయకులు ప్రభావతి, భానుమతి, వనజ, సరోజమ్మ, నాయకులు మాజీ ఎంపీటీసీ ఖదీర్, రాజు, పేపర్ శీను, ఆటో శీను, మున్నా, నాగరాజు, కుమార్, విజయ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల భవిష్యత్తుకు అండగా ఉంటాం

**మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్ :** విపత్కర పరిస్థితులలో ఉద్యోగులకు భరోసా కల్పించే విధంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని అండగా ఉంటామని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారంపులివెందుల మునిసిపాలిటి లో పబ్లిక్ హెల్త్ విభాగమునందు (ఆప్కోస్) విధి నిర్వహణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు పబ్లిక్ హెల్త్ వర్కర్లకు 5 లక్షల రూపాయల మొత్తమును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది మరియు సాధారణ మరణం జరిగిన 7 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్ లకు ఒక్కక్కరికి 2 లక్షల చొప్పున మొత్తం 24 లక్షల రూపాయలు పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి , వైయస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ వరప్రసాద్ ల చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఇందులో మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ,సానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ పాల్గొనడం జరిగినది



## మేము ఉండగా ఎవరు అనాథలు కాదు

**మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్**



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు కు చెందిన దానవులపడు లో నివాసం ఉంటున్న కే.వెంకటరమణ అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు మధ్యాహ్నం 01:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించినఫౌండేషన్చైర్మన్మోరేలక్ష్మణ్‌రావు,డి.శ్రీరామ్,సుబహన్, సురేష్, సుబ్బయ్య తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లనుసంప్రదించవలసిందిగాకోరుచున్నాము..o91 82972 53484.

## అడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు రిజిస్టర్ చేసుకోండి:ఎంపిడిఓ

**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినఅడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు డిసెంబర్ 15వ తేదీ నుంచి జరుగుతాయని ఈ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వారి సమీపంలోని గ్రామ సచివాలయాల్లో వారి పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండలంలో జరిగే అడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు క్రీడా మైదానాలు సిద్ధం చేశామని తెలిపారు.గ్రామ సచివాలయ పరిధిలో 15 ఏళ్ళు పై బడిన యువతి యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. గ్రామ స్థాయిలో 15 ఏళ్ళు పై బడిన వారికి క్రికెట్,కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్,బాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.క్రీడా పోటీలు డిసెంబర్ 15వ తేదీ నుంచి జనవరి 26 వరకు జరుగుతాయని కావున చెన్నూరు మండలంలోని యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పలు ప్రభుత్వ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి





**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలంలోని వంతాటి పల్లి గ్రామ పంచాయతీలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రం, విలేజ్ క్లినిక్ నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

**ఎస్. రాజంపేటలో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా** సిద్ధవటం మండలంలోని ఎస్. రాజంపేట గ్రామపంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాల బుక్ లేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీలకంతారెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ యేకుల రాజేశ్వరీ రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, ఎంపిటిసి జి. నాగిని, జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సంజీవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రావుల సుబ్బా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుప్పం సుబ్బారెడ్డి, నాయబ్ రసూల్, ఎస్ రాజంపేట సర్పంచ్ శాలిని, వైఎస్అర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంఈఓ శంకరయ్య, మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి, ఈఓపిఅర్డి పులిరాం సింగ్, ఎంఈఓ శంకరయ్య, ఎపీఓ నరసింహులు, ఇంచార్జ్ హౌసింగ్ ఎఈ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోండి

**– శ్రీ సాయి హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ**



**పులివెందుల మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద అందజేస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్లను పులివెందులలో నారాయణ స్కూల్ వద్ద ఉన్నటువంటి శ్రీ సాయి హెచ్ పి గ్యాస్ కనెక్షన్ ఏజెన్సీ వారు అందిస్తున్నటువంటి గ్యాస్ కనెక్షలను సద్వినియోగం చేసుకోవాలని డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన వినియోగదారులకు ఉజ్వల్ పథకం కింద గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అంద జేయడం. ఇందులో మహిళలకు అధిక ప్రాధాన్యత నివ్వడం హర్షణీయమన్నారు. కాగా గతంలో రేషన్ కార్డు ద్వారా గ్యాస్ కనెక్షన్ పొంది ఉంటే అటువంటివారు అనర్హులు గా కేంద్రం ప్రకటించిందన్నారు. కనెక్షన్ పొందని వారితోపాటు కొత్తగా రేషన్ కార్డు పొందిన వినియోగదారులకు కూడా ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేయడం గొప్ప విషయం అన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగిపోయిన నేపధ్యంలో గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా అందజేయడం చారిత్రకమన్నారు. అర్హత పొందిన వారికి వెంటనే గ్యాస్ కనెక్షన్ ఏర్పాటు చేయడం మంచి పద్ధతి అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఉచిత గ్యాస్ కనెక్షన్ సద్వినియోగం చేసుకోవాలని కిషోర్ విజ్ఞప్తి చేశారు.

## వర్షం లేకపోవడంతో సరైన కాపు రాక తెగులుసోకి దెబ్బతిన్నపంటలు

**రైతులు రైతు నాయకులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిను ఏవి రమణ రైతు సేవా సమితి వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు**



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో వర్షం పడక కడప జిల్లాలో ఏ మండలంలో కూడా పంటలు వేయకపోవడం బోర్ల కింద వేసిన పంటలు కూడా వర్షం లేకపోవడంతో సరైన కాపు గాని తెగులుచోకి దెబ్బ తినడం జరిగిందని ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇతర జిల్లాలను మండలాలను కరువు జిల్లాలుగా ,మండలాలుగా ప్రకటించి కడప జిల్లాను జిల్లాలోని ఏ ఒక్క మండలాన్ని కరువు జిల్లాగా మండలంగా ప్రకటించకపోవడం చాలా దారుణమని రైతు సేవా సమితి వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు ఏవి. రమణ అన్నారు. మైదుకూరు మండలంలోని వనిపెంట ప్రాంతంలో రైతులు రైతు నాయకులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన రమణ మాట్లాడుతూ ఏ ఒక్క రైతుకు కూడా పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితిలో లేదని కొంతమంది రైతులు పంటలను దున్నివేయడం కూడా జరిగిందని ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా కూడా ఐ ఉండి రైతులను ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకోకపోవడం చాలా అన్యాయమని వెంటనే ప్రభుత్వం కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించు ఆదుకోవాలని ఆయన కోరారు.రైతు సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన సోమవారం కడప జిల్లాను కరువు జిల్లాగాప్రకటించాలనిమైదుకూరుఎమ్మార్వో కార్యాలయం దగ్గర జరిగే నిరసన కార్యక్రమంలో మండల రైతులందరూపాల్గొనాలని ఆయన కోరారు. ఈరోజు దెబ్బతిన్నపంటలపరిశీలనకార్యక్రమంలో రమణతో పాటు రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులుమాడిశెట్టిసహదేవుడు, మండల నాయకులు కోటయ్య గారి మురళి రైతులు కత్తి నాగిరెడ్డి, బాల సుబ్బయ్య, అక్కిదారి రమేష్ పాల్గొన్నారు.

## రచయితల సభల్లో భాగస్వామ్యానికి అవకాశం

**రచతయిల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** వైయస్.ఆర్. జిల్లా రచయితల సంఘం డిసెంబరు 23, 24 తేదీలలో కడప నగరంలో మహాసభలను నిర్వహిస్తున్నామని ఇందులో పలు అంశాలలో భాగస్వామ్యం పొందేం దుకు పలువురు రచయితలు, కవులు, సాహిత్యా భిలాషులు, కార్యకర్తలకు అవకాశం కల్పిస్తున్నామని రచతయిల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మహాసభల్లో రెండు రోజుల పాటు సాహిత్య ప్రసంగాలు, పత్ర సమర్పణలు, పలు రకాల సాహిత్య ప్రక్రియల ప్రదర్శనలు, పుస్తక ప్రదర్శనలు, సావనీర్‌లు, జిల్లా రచయితల పుస్తకాల ప్రదర్శన అమ్మకాలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాకు చెందిన రచయితలు తాము రాసిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచేందుకు సంఘ అధ్యక్షులను కనీసం 20 రోజుల ముందు సంప్రది ంచాలని సూచించారు. జిల్లాలో ఇంతకుముందు నిర్వహించిన జిల్లా రచయితలు, అభ్యుదయ రచయితల సంఘాల మహాసభలకు సంబంధించిన సావనీర్‌లు కరపత్రాలు, కవుల రచయితల ప్రసంగ పాఠాలు, ఫోటోలు ఉంటే తమకు తెలపాలని వాటిని ప్రదర్శనలో ఉంచేందుకు ఏర్పాటుచేస్తామని తెలిపారు. జిల్లాకు సంబంధించి చరిత్ర, భౌగోళిక అంశాలు, ఇతర సాహిత్య రూపకాల పుస్తకాలు ఉన్నవారు కూడా తమ పుస్తకాలను ఈ ప్రదర్శనలో ఉంచేందుకు సంప్రదించాలని కోరారు. ప్రదర్శనకు యోగ్యమ్మైన ఏ ఇతర సామాగ్రి తమ వద్ద ఉన్నా ఆ విషయం తమకు తెలపాలన్నారు. జిల్లా ప్రతిష్టనుపెంచే కళారూపాల నిర్వాహకులు జిల్లాకు సంబంధించిన అంశాలపై పద్యాలను రచిం చినవారు సభల్లో గానం చేసేందుకు అనువుగా ఉన్న పద్యాలు రచించినవారు కూడా సంప్రదిం చాలన్నారు.పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులు తమ సంస్థ ద్వారా ప్రతిష్టాత్మకమ్మైన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించదలచుకుంటే తన నెంబరులో సంప్రదించాలన్నారు. వైయస్సార్ జిల్లా పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసేలా ఈ సభలను నిర్వహించాలన్నది తమ ధ్యేయమని మహాసభలకు సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చే వారు కూడా ముందుగా తనకు తెలిపితే వారికి ఆసక్తిగల అంశాలలో తగిన భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. వీరు అధ్యక్షులు మూల మల్లికార్జున రెడ్డి 7700003399, ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం 9704651414 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# సంస్కరణల పేరుతో విద్యారంగ వినాశకర విధానాలు అమలు




**– యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఆరోపణ**

**కడప సిటీ మేజర్ న్యూస్ :** పాలకులు సంస్కరణల పేరుతో విద్యారంగంలో వినాశకర విధానాలు అమలు చేస్తున్నారని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో జరిగిన యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 117 వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది పాఠశాలలో మూసివేతకు గురయ్యాయని 11 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దయ్యాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ప్రయత్ని స్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందులో భాగంగానే ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. జూన్ మాసంలో ఉపాధ్యాయ బదిలీలు జరిగాయని, అప్పటినుండి క్యాడర్ స్ట్రెంత్‌ఆప్డేషన్ పేరుతో 250 మంది ఉపాధ్యాయులకు ఐదు మాసాలుగా జీతాల చెల్లింపులు లేవన్నారు. జీతాల సమస్యలపై గత మూడు నెలలుగా విద్యాశాఖ, సి.ఎఫ్.ఎం.ఎస్ అధి కారుల చుట్టూ తిరుగుతున్నా సమస్యను పరి ష్కరిం చడం లేదన్నారు. మునిసిపల్ ఉపాధ్యాయు లను విద్యాశాఖ పరిధిలోకి తెచ్చి ఏడాది కాలం ముగిసినా ఇప్పటివరకు వారి సర్వీసును విద్యాశాఖ నిర్ధారించ లేదన్నారు. దీంతో మునిసిపల్ ఉపాధ్యా యులకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ జరగ లేదన్నారు. గతంలో ఉన్న సర్వీస్ రూల్స్ ను అమలు చేసైనా అవసరమైన స్కూల్ అసిస్టెంట్, ప్రధానో పాధ్యాయ పోస్టులను సృష్టించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యా యులకు రేషనలైజేషన్ నిర్వహి ంచి వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖపరిధిలోకివచ్చిన తర్వాత మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రావిడెం ట్ ఫండ్ సమస్య కూడాపరిష్కారంకాలేదని, దీంతో మునిసిపల్ టీచర్లు ప్రావిడెంట్ ఫండ్ మినహాయి ంపులు చేపట్టలేక తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ల వద్ద ఉన్న తమ పిఎఫ్ సొమ్మును సైతం డ్రా చేసుకోలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యా శాఖ వెంటనే స్పందించి మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిసెంబర్ మాసంలో తగు కార్యాచరణ రూపొందించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. డిసెంబర్ 9 మరియు 10 తేదీలలో ఏలూరు జిల్లాలో యుటిఎఫ్ 49వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయని ఈ సమావేశాలలో విద్యారంగంలో పాలకులు చేపట్టిన సంస్కరణలపై చర్చిస్తామన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీగా ఇచ్చిన సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు విధానంపై మాట తప్పి జిపిఎస్ విధానాన్ని అమలు చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ అమలు కోసం కౌన్సిల్ సమావేశాల్లో పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా కార్యాచరణ రూపొందించి పోరుబాటుకు పిలుపునిస్తామని ఆయన తెలిపారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించామని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించడంతో పాటు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షుడు వై.రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రజక ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయండి



**– రజక సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య పిలుపు**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** హలో రజక...ఛలో గుంటూరు పేరిట ఈనెల 26వ తేదీన గుంటూరు – విజయవాడ రహదారి ప్రక్కన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న వీరనారి శ్రీచిట్యాల ఐలమ్మ ప్రాంగణంలో నిర్వహించనున్న రజక ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని రజక సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లి టమోటా మార్కెట్ యార్డ్ నందు మహాసభకు సంబంధించిన గోడపత్రికలను రజక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముసలి కుంట నాగయ్య మాట్లాడుతూ రజకుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా శాసనసభ పార్లమెంట్ జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి,17 రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో వున్న రజకులని ఏపీలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలి, చేనేత,గౌడ,మత్యకారులకి ఇస్తున్న 50 సంవత్సరాల పెన్షన్ రజకులకు కూడా వర్తింపజేయాలి,రాష్ట్ర ప్రభుత్వం రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి,రజక కులవృత్తి చెరువులపై లీజ్ రద్దుచేసి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలి, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వున్న నామినేటెడ్ పోస్టులో అవకాశం కల్పించాలి. తిరుమల తిరుపతి దేవస్థానంలో శాశ్వత బోర్డు మెంబరుగా రజకులకు అవకాశం కల్పించాలనే డిమాండ్లపై పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం జరిగింది. ఈ మహాసభకు రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబుతో ఇతర ప్రముఖులు హాజరవుతారన్నారు. కావున ఈ మహాసభలకు మదనపల్లి,తంబళ్లపల్లె,పీలేరు నియోజక వర్గాలతోపాటు అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి రజక కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోరజక సంఘం రాజంపేట పార్లమెంట్ నాయకులు ముద్దిమడుగు రామ్మూర్తి, నాయకులు గోపాల్,ఎస్టేట్ రమణ, బేరుపల్లి శివకుమార్,హెూండా శివ,సాంబశివ పాల్గొన్నారు.

# 19న ఆర్ అండ్ బి బంగ్లా వద్ద బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జయప్రదం చేయండి

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** పించా, అన్నమయ్య డ్యాం కొట్టుకు పోయి అంతులేని ప్రాణ ఆస్తి నష్టం జరిగి రెండు సంవత్సరాలు గడిచిన నిమ్మకు నీరెత్తి ఉన్నరాష్ట్ర ప్రభుత్వ వైఖరి పైనిరసన వ్యక్తం చేస్తూఈనెల 19వ తేదీనఅనగా ఆదివారం నాడు ఉదయం10 గంటల నుండి 2 గంటల వరకు రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా వద్ద నున్న ధర్నా చౌక్ వద్ద రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ప్రజలు బాధితులు పెద్ద ఎత్తున పాల్గొనాలని భారతీయ జనతా పార్టీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్, ఒక ప్రకటన లో తెలిపారు.

# యుటిఎఫ్ గోపవరం మండల నూతన కమిటీ



**కలసపాడు మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ గోపవరం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. బద్వేల్ లోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన గోపవరం మండల కౌన్సిల్ సమావేశాల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు మాతంగి వెంకట సుబ్బయ్య, అధ్యక్షులు వీరదాసరి క్రిస్టఫర్, సహాధ్యక్షులు పి.విశ్వనాథరెడ్డి, జి.అనురాధ,ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, ట్రెజరర్‌ఎం.రామచంద్రయ్య, కార్యదర్శులు కె.ఓబులేసు, శ్రీనివాసులు,ఎం.బాబు, టి.సుబ్రహ్మణ్యం, యన్..నరసింహులు, ఎం.వెంకట రమణ, కె.వీరారెడ్డి,పి.బాల ఓబన్న , ఎం.శివ ప్రసాద్, సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, వీరదాసరి క్రిస్టఫర్, వి.కృష్ణుడు, ఎం.దస్తగిరి, బి.ఓబన్న, మల్లెం కొండయ్య, జె.మణికుమార్, కె.రమణయ్య, సి.హెచ్.వెంకట రమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.నరసింహనాయుడు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి లు వ్యవహరించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరదాసరి క్రిస్టఫర్,వి.కృష్ణుడు మాట్లాడుతూ పాలకవర్గాలు విద్యారంగం పట్ల చిన్నచూపు చూస్తున్నాయన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న జగన్ సర్కార్ ఇచ్చిన మాట తప్పి జిపిఎస్ విధానాన్ని అమలు చేసిందన్నారు. భవిష్యత్తులో పాత పెన్షన్ సాధన కోసం పోరాటాలు చేపడతామని తెలియజేశారు.

# 48వ సారి రక్తదానం చేసిన సంఘసేవకుడు డా.సయ్యద్ అహ్మద్




**సుండేపల్లి మేజర్ న్యూస్ :** తిరుపతి నగరం నందు ఒక క్యాన్సర్ పేషెంట్ కు అత్యవసరంగా రక్తకణాలు అవసరం కాగా ప్రముఖ సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్ స్వయంగా తిరుపతి నందు గల ఎన్ టి ఆర్ బ్లడ్ బ్యాంకు వెళ్లి రక్తకణాలు దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలు ఓసారి ఖచ్చితంగా రక్తదానం, ప్రతి 15 రోజులకొకసారి రక్త కణాల దానం చేస్తానని, దాని మూలంగా ఆరోగ్యం బాగా మెరుగ్గా ఉంటుందని, రక్తంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ సమంగా ఉంటాయని పేర్కొన్నారు. యువకులు రక్తదానం చేయడానికి భయం, అపోహలు వీడి ముందుకు రావాలని, దాని మూలంగా రక్త కొరత లేని సమాజంనిర్మించగలమనిఆయన పేర్కొన్నారు. దయచేసి యువకులందరూ రక్తదానంచేస్తేఅనారోగ్యం పాలవుతారు అనే భయాన్ని వదిలేసి నిశ్చింతంగా వచ్చి రక్తదానం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతికి చెందిన సమాజ సేవకులు షేక్ ఖదీర్, గుల్ రీనా, డేవిడ్ లు పాల్గొన్నారు

# ఆర్తి కోసం అన్నపై తమ్ముడు రాళ్లదాడి



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆస్తి కోసం అన్నపై తమ్ముడు రాళ్లతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. బి కొత్తకోట మండలంలో శుక్రవారం వెలుగు చూసిన ఘటనపై పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మండలంలోని నాయునిబావి పంచాయతీ, ఇర్రివారిపల్లెకు చెందిన చలపతి,శివప్పఅన్నదమ్ములు. వీరికివారసత్వంగావచ్చిన ఆస్తి ఆరు ఎకరాలు ఉంది. ఈ ఆస్తిలో తల్లిదండ్రులు వాటాలు పంచలేదు. దీంతో వాటాల కోసంఇద్దరు గొడవపడ్డారు. ఈ గొడవలో అన్న చలపతి (50) పై తమ్ముడు శివప్ప బండరాళ్లతో విచక్షణారహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితుల్ని కుటుంబీకులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులు ఘటనపై బి కొత్తకోట పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నూతన సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** పట్టణం లో చిట్వేల్ రోడ్డు నందు వై కోట సర్పంచ్ ఈశ్వరయ్య తమ్ముడు డాక్టర్ మల్లెం బాబు యాదవ్ నూతన సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై, నూతన ఆసుపత్రినిప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ ముప్పాళ్ళ హేమనవర్మ,రాష్ట్రప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర, ఓబులవారిపల్లి మండల కన్వీనర్‌వత్తలూరుసాయికిషోర్‌రెడ్డి,చిట్వేల్‌మండలకన్వీనర్ చెవు శ్రీనివాసులు రెడ్డి,ముక్క మధుసూదన్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,ఆల్ఫామెరైన్‌ఎండిసుధాకర్ యాదవ్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ,వైసీపీ వెన్నులో వణుకు,



సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా తయారు చేశారని రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మండిపడ్డారు. ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో పథకాల గురించి చెబుతూ గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ ను దారిలో పెట్టేలా,టీడీపీ మేనిఫెస్టో ఉందని.రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యుత్తమ ప్రణాళిక, నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఆమె తెలియజేశారు.ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 50 ఏళ్లు ఉన్న ప్రతి యువతి, మహిళకు రూ.1500 సాయం. జిల్లా పరిధిలో ఆడ బిడ్డలకు ఉచితంగా బస్సు ప్రయాణం. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ప్రతీ బిడ్డకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితం. యువగళమ్ పథకం కింద 20 లక్షల మందికి ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేల భృతి. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయల సాయం.బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా నిలుస్తాం. ఇంటింటికీ మంచి నీటి పథకం ద్వారా ప్రతీ ఇంటికీ కుళాయి కనెక్షన్. పూర్ టు రిచ్ పథకం ద్వారా నిరుపేదల ఆర్థిక స్తోమతను పెంచే ప్రణాళికలను రూపొందిస్తాం.తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు చూసి వైసిపి పార్టీకి జగన్ మోహన్ రెడ్డికి వెన్నెల్లో పుట్టిందని. ఈ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో ఎంతో ఆసక్తిని రేపుతున్నాయని ప్రజలు ఆకర్షితులవుతున్నారని ఇంటలిజెన్స్ రిపోర్ట్ ద్వారా తెలుసుకొని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నానాటికి రోజురోజుకీ పెరుగుతున్న గ్రాఫ్, అలాగే ప్రజల్లో టిడిపికి పెరుగుతున్న సానుకూలతను చూసి ఎక్కడ తాను ఓడిపోతానన్న భయంతో జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అన్యాయంగా సునకా ఆనందం పొందడానికి ఎటువంటి ఆధారాలు లేకున్నా స్కిల్ డెవలప్మెంట్ స్కాం అని సృష్టించి ప్రజల్లో శ్రీ నారా చంద్రబాబునాయుడుకి వస్తున్న ఆదరణను దిగజార్చడానికి కుట్రనుకోండి అన్యాయంగా శ్రీ నారా చంద్రబాబునాయుడు ఎటువంటి తప్పు చేయకుండా ఆయనను జైల్లో పెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులను క్యాడర్ను భయభ్రాంతులకు గురి చేయాలని తద్వారా రాబోయే 2024 ఎన్నికల్లో లబ్ది పొందాలని పండిన పన్నాగమే, ఈ జగన్మోహన్ రెడ్డి రచించిన స్కిల్ డెవలప్మెంట్ స్కీం అని ఆమె పేర్కొన్నారు. సామాజిక సమన్యాయం సోషల్ ఇంజనీరింగ్ అని పెద్ద పెద్ద పదాలు వాడే జగన్మోహన్ రెడ్డి ఇవాళ సోషల్ ఇంజనీరింగ్ అని తన పార్టీలో ఉండే రెడ్డి సామాజిక వర్గానికి సమన్యాయం చేశాడే తప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఏ సామాజిక వర్గానికి వైసీపీ ప్రభుత్వం ద్వారా ఎటువంటి లబ్ధి లభించలేదు. మరీ ముఖ్యంగా ముస్లిం మైనారిటీల పక్షపాతి అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో తన మేనిఫెస్టోని ఖురాన్ తో పోలుస్తూ 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా అతి పవిత్రమైన ఖురాన్ ను అవమానించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆమె దుయ్యబట్టారు. తన మేనిఫెస్టోలో ముస్లింల కోసంమైనారిటీ సబ్ ప్లాన్ అమలు చేస్తానని ఇంతవరకు కార్య చరణ కూడా ప్రకటించలేదు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వక్ఫ్ భూములను పరిరక్షిస్తానని చెప్పి అధికారంలో వచ్చిన తర్వాత వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా ఇప్పటివరకు 30 వేల కోట్ల విలువచేసే వక్ఫ్ భూములను ఆక్రమించుకుంటే ఇంతవరకు జగన్మోహన్ రెడ్డి ఎందుకు నోరు మెదపలేదు వాళ్ల మీద ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదు. దుల్హన్ పథకం కింద ప్రతి పేద మైనారిటీ ముస్లిం ఆడబిడ్డకు లక్ష రూపాయలు ఇస్తానని అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల తర్వాత దుల్హన్ పథకాన్ని అమల్లోకి ఇచ్చి మళ్లీ దానికి టెన్త్ క్లాస్ ఉంటేనే అర్హులు అని నిబంధన పెట్టి అసలైన ముస్లిం పేద ఆడపిల్లలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందకుండా చేశాడని ఆమె ధ్వజం ఎత్తరు. అదే శ్రీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో 40 వేల మంది ముస్లిం పేదింటి ఆడపిల్లలకు 50 వేల రూపాయలు అందజేసిన ముస్లింల పక్షపాతి సిబిఎన్ అని ఆమె పేర్కొన్నారు. మస్జిద్ లో పనిచేసే మౌజన్ లకు ఇమామ్ లకు నెలసరి వేతనం కింద 15 వేల రూపాయలు ఇస్తామన్నారు ,కానీ ఇప్పటివరకు దాని దాఖలాలు లేవు అదే విధంగా ముస్లిం మైనారిటీ లు ప్రమాదవశాత్తు చనిపోతే వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అన్నాడు ఇంతవరకు దాని ఊసే లేదు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఏపీని దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా చూపించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అలాంటి ఆదర్శవంతమైన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆమె అన్నారు కావున ప్రజలు ఇప్పటికైనా ఈ వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి దుర్మార్గపు చర్యలను గమనించి రాబోవు రోజులలో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవడం కోసం కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో చిల్డ్రన్స్ డే



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా సత్వర చికిత్స కేంద్రము జిల్లా ఆస్పత్రి ప్రొద్దుటూరు నందు చిల్డ్రన్స్ డే సందర్భంగా కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. హనీఫ్ బాబా, కంటి వైద్యనిపుణుల సమక్షంలో కంటి పరీక్షలు నిర్వహించిన ఈశ్వర రెడ్డి నగర్ ప్రాథమికోన్నత పాఠశాల కు చెందిన 18 మంది కంటి లోపాలు కలిగిన విద్యార్థులకు శుక్రవారం రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎస్. రమేష్ కంటి అద్దాలను, దంత సమస్య లు ఉన్న వారికి టూత్ పేస్టు, బ్రష్ లను సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులందరికీ బహుమతులను ప్రధానం చేశాను.ఈ పంపిణీ కార్యక్రమం లో చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.శ్రీనివాస రెడ్డి మెడికల్ ఆఫీసర్ వాసంతి ,దంత వైద్యులు డా.అనూష కంటి వైద్య నిపుణులు ఎం.ఎస్.తేజ ఆర్కెఎస్కే మేనేజర్ నవీన్ కుమార్ కన్సల్టెంట్ వెంకట రమణ ఒప్తోమెట్రిక్ జమీర్ సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ సీహెచ్ఓ శిరీష ఏఎన్ఎం ఉమారాణి సోషల్ వర్కర్ రామ్మూర్తి ఆశా కార్యకర్త లు వరలక్ష్మిబాగ్యమ్మ శివ జ్యోతి బాల భవిత కేంద్రం సిబ్బంది, పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆలయ సిబ్బంది అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి గంగమ్మ తల్లిని దర్శించుకుని ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఆదాయాన్ని గుడిలోని భక్తుల కోసం సౌకర్యాలు ఏర్పాట్లు చేసుకోవచ్చన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే జాతరలో భక్తులకు ఎలాంటిఅసౌకర్యాలుకలగకుండామరుగుదొడ్లు,స్నానవాటికలు వసతులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. దాతల సహకారంతో విశ్రాంతి గదుల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. రాయలసీమకే తలమానికమైన గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం అర్చకులు శేఖర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి రవీంద్ర రాజు పూజల నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అన్నమయ్య జిల్లా టూరిజం అధికారి నాగభూషణ్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జయ రాములు, శ్రీనివాసులరెడ్డి, ఆలయ చైర్మన్ సామాల నరసింహారెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### – విద్యార్థులను ఆకట్టుకున్న కవిసమ్మేళనం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాల ఆదేశాల మేరకు మదనపల్లి శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న 56వ గ్రంథాలయ వారోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి.ఇందులో భాగంగా గ్రంథాలయ అధికారిని ఆర్.వసంత కుమారి ఆధ్వర్యంలో నాలుగో రోజైన శుక్రవారం గ్రంథాలయంలో కవిసమ్మేళనం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేంపల్లి అబ్దుల్ ఖాదర్ హాజరై తన అమూల్యమైన కవితను శ్రోతులకు వినిపించారు.అదేవిధంగా ఎంతో విలువైన 100 పుస్తకాలు మదనపల్లి శాఖ గ్రంథాలయానికి వితరణ చేశారు.అనంతరం కవులైన రామ్మోహన్ రెడ్డి,యన్.కుమార స్వామి,వి.యం.నాగరాజు,వాసా క్రిష్ణమూర్తి,టి.యస్.ఎ. క్రిష్ణమూర్తి,లింగాల యుగంధర్ ఆచారి,సురభి హేమలత,బి.శ్రీనివాసులులు గ్రంథాలయం గురించి వారు రాసిన కవితలను విద్యార్థులకు చదివి వినిపించారు.ఇందులో భాగంగా కవులను గ్రంథాలయం తరపున ఆర్.వసంత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్ గొల్లపూడి తిరుపతిరావు,రెడ్డప్ప మరియు పాఠకులు,కవులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పాస్టర్ బోనాసి జాన్ బాబు

### – అన్నమయ్య జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా మదనపల్లె పట్టణానికి చెందిన పాస్టర్ బోనాసి జాన్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.శుక్రవారం ఈ విషయాన్ని మదనపల్లిలో జరిగిన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ ఏర్పాటైనట్లు కార్యవర్గ సభ్యులు ప్రకటించారు.ఇందులో జిల్లా ఉపాధ్యాక్షులుగా పాస్టర్ జాన్ శీనా,సెక్రటరీగా పాస్టర్ బి.జాన్సన్,జాయింట్ సెక్రటరీగా పాస్టర్ సామ్సన్, ట్రెజరరుగా జీవారత్నం అలియాస్ నాగరాజు,ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులుగా పాస్టర్ సామియల్,పాస్టర్ యర్రయ్య, పాస్టర్ రమేష్,పాస్టర్ సుధాకర్,పాస్టర్ ఇజ్రాయెల్,పాస్టర్ చిన్నప్ప,పాస్టర్ యసియా,పాస్టర్ సతీష్,పాస్టర్ విజయశేఖర్ లు ఉన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 265 క్రైస్తవ సంఘాలు సభ్యులుగా వున్నట్లుచెప్పారు.క్రైస్తవసంఘాలన్నీ ఐఖ్యంగా జాతి అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని తెలియజేశారు.అదేవిధంగా తనపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే జిల్లాలోని పలువురు పాస్టర్లు నూతన అధ్యక్షులుబోనాసిజాన్‌బాబునుశాలువా,పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు.

## మైదుకూరులో నాలుగోరోజు కొనసాగుతున్న దస్తావేజులేఖర్ల నిరసన

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పక్కన మైదుకూరు ప్రాంత దస్తావేజులేఖర్ల నిరసన నాలుగో రోజు కొనసాగుతోంది. కడప జిల్లాతో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్టర్ కార్యాలయాల పరిధిలో గత నాలుగు రోజులు గా దస్తావేజులేఖర్లు పెన్డౌన్ నిరసన కొనసాగిస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి కడప జిల్లాలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. దీనితో ఆస్తులు అమ్మకందారులు, కొనుగోలుదారులు అయోమయంలో ఉన్నారు. దస్తావేజు రైటర్ల పెన్డౌన్ తో నిత్యం రద్దీగా కనిపించే మైదుకూరు రిజిస్టర్ కార్యాలయం బోసిపోయింది. ప్రైమ్ 2.0 విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పాత పద్ధతిని కొనసాగించాలని, మైదుకూరు దస్తావేజు రైటర్లు నినాదాలు చేస్తూ కార్యాలయ సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు రైటర్లు కట్టారి రవిబాబు, సుధీర్, సామెల్, సుధాకర్, శ్రీనివాసులురెడ్డి, నారాయణ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

## జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు

**కడప,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రత్యామ్నాయ పం టల సాగును ప్రోత్స హిస్తూ.. రబీ సీజన్ రైతులను సన్నద్ధం కావాలని.. జిల్లా కలెక్టర్ విజయ్ రామ రాజు వ్యవసాయ అధికారులను ఆదేశిం చారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజుతోపాటుజేసీ గణేష్ కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ భరత్వాజ్ పాల్గొనగా.. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూ చించారు. ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా రైతులను ప్రోత్సహించాలని అధి కారులను ఆదేశించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలోని ఆయకట్టు పరిధిలో పంటల సాగు కు అందుబాటులో ఉన్న నీటి వన రులైన బోర్లు, బావులు తదితరాల ను సద్విని యోగం చేసుకుని అందుకు అనువుగా పంట రకాలను ఎంపిక చేసుకుని సాగు చేయాల్సి ఉంటుందన్నారు. సెరి కల్చర్ లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అందుకు తగ్గట్టుగా యు వతను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. కడప నగరంలో రైతు బజార్లనుపెంచాలనిసబందితఅధికారులను ఆదేశిం చారు.అలాగే అగ్రికల్చర్ మార్కెటింగ్ గోడౌన్ల నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చిరుధాన్యాల పంటల సాగు విస్తీర్ణం దిగుబడులుపెంచడానికిరైతులుఅవగాహన కల్పించాలని ప్రణాళికలు రూపొం దించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆదిశగా వ్యవసాయ శాఖ డివిజన్లవారీగాటార్గెట్లు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి ఆయా డివిజన్ల పరిధిలో చేపట్టాల్సిన అన్ని ప్రక్రియలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు.వ్యవసాయసలహామండలి సభ్యులు బలరా ంరెడ్డి, జిల్లావ్యవ సాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఎపిఎంఐపీ పీడి రవీ ంద్రరెడ్డి, సీఎంఎన్ ఎఫ్ (ప్రకృతివ్యవసాయం)డిపిఎంరామకృష్ణ,ఆత్మపీడివిజయకుమారి,డీసిఓ సు భాషిణి, డిపిడి ఆత్మ పద్మాలత, అనిమల్ హస్బండరి అధి కారిని శారదమ్మ, ఎల్డి ఎందుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, పట్టు పరిశ్రమ శాఖ ఎడిశ్రీనివాసులరెడ్డి,కేవికేడావీరయ్య,ఎఆర్ఎస్సైంటిస్టుడాసునీల్,ఉద్యాన శాఖ, మత్స్యశాఖ,సహకార,సివిల్‌సప్లై,వ్యవసాయసంబందితశాఖల పాల్గొన్నారు.

# ఘనంగ ప్రారంభమైన శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణం సొసైటీ కాలనీలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణంలో ప్రతి ఏటా ఘనంగ నిర్వహిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో ఈ సంవత్సరం టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సాయినాథ శర్మ వారి ధర్మపత్ని ప్రశాంతి ఆధ్వర్యంలో ఘనంగ జరుగుతుంది, అందులో భాగంగా శ్రీ అయ్యప్ప స్వామి వారికి అభిషేక కార్యక్రమం జరిగింది, కమలాపురం నియోజకవర్గ వ్యాప్తంగా అయ్యప్ప స్వామీ భక్తులు పాల్గొని భజనలు చేశారు, అలాగే మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు,



# ఎస్సీ కార్పొరేషన్ లో రద్దు చేసిన పథకాలు అమలుపరచాలి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు బిజెపి ఎస్సీ మోర్చా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గుడిసె దేవానంద్ నాయకత్వంలో శుక్రవారం బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో పులివెందుల అసెంబ్లీలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో ఉన్న ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి ఎస్సీ కార్పొరేషన్ లో రద్దు చేసిన 26 పథకాలు వెంటనే అమలు చేయాలని ఓ ఎస్ డిఅనిల్ కుమార్ రెడ్డి ని కలిసి వినత పత్రం ఇవ్వడం జరిగింది. పులివెం దుల అసెంబ్లీ కన్వీనర్ శ్రీ మహేష్ రెడ్డి , బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నవీన్ ,బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా ఇంచార్జి శ్రీ వేల్పూల గోపాల్ , బిజెపి రాష్ట్రకార్యవర్గశ్రీసభ్యులు రామచంద్రారెడ్డి , తదితర నాయకులు పాల్గొన్నారు.



# కలసపాడు ఏబీవీపీ నూతన నగర కమిటీ ఎన్నిక

**కలసపాడు మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కలసపాడు శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.కె జూనియర్ కళాశాలలో నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కడప జిల్లా సంఘటనా మంత్రి పెంచలయ్య మరియు కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా రూపు రేకలు మార్చి విద్య వ్యవస్థను సర్వ నాశనం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు అనేక సంస్కరణలు తీసుకోవాల్సిన సమయంలో అనేక కొత్త కొత్త జీవోలు తీసుకొని వచ్చి విద్యార్థులను విద్యకు దూరం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు విశ్వవిద్యాలయాల విసీలను వైయస్సార్ ఏజెంట్లుగా మార్చిన ఘనత ఈ ముఖ్యమంత్రి కే దక్కిందని అని అన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు, నగర కార్యదర్శిగా వెంకటయ్య, నగర సహాయ కార్య దర్శులుగా అభిలాష్,చైతన్య నగర మహిళా కన్వీనర్ గా శ్రావణి,నగరమహిళాకో కన్వీనర్లుగా నాగేశ్వరి,గురుస్పందన సోషల్ మీడియా కన్వీనర్ గా తరుణ్, ఎస్.ఎఫ్.డి కన్వీనర్ గా కొండారెడ్డి, ఎస్.ఎఫ్.స్ కన్వీనర్ గానవీన్‌కుమార్‌రెడ్డి,నగరకార్యవర్గసభ్యులుగావిశ్వతేజ,మంజీరవల్లి, జమాల వల్లి,గణేష్‌కాలేజీప్రెసిడెంట్‌గాబన్నీత్,కాలేజీ వైస్ ప్రెసిడెంట్ గా పవన్‌కుమార్ ని ఎన్నుకున్నారు.జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమణ,చంద్ర పాల్గొన్నారు.



# ముమ్మరంగా బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



**చెన్నూరు మేజర్ న్యూస్:** మండలంలోని ముండ్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం స్థానిక టీడీపీ నాయకులు నిర్వహించారు.రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే సంక్షేమం సంక్షేమం అమలు కావాలన్నా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని తెలిపారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మిని మానిఫెస్ట్ ద్వారా ఆరు పథకాలను ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో పేద మధ్య తరగతి కుటుంబాలు అభివృద్ధిలో పథంలో రావటానికి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ప్రతీ కుటుంబం తెలియజేయడం జరిగిందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిది,తల్లికి వందనం ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితం,అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం,యువగళం నిధి ద్వారా నెలకు 3000 రూపాయలు ఆర్థిక సాయం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులు చేయ టమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని అది చంద్రబాబు నాయుడు తోనే సాధ్య మన్నారు.చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రంలో అధివృధి,సంక్షేమం రెండూ అమలు అవుతాయని తెలిపారు.రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం వుందని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో అల్లాడు రాజశేఖర్ రెడ్డి యామల మణికంఠ ,పాల్ రెడ్డి బుక్కన్న తిలక్,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# మిట్స్ డేటా సైన్స్ విభాగం వారిచే హాండ్స్ ఆన్ వర్క్ షాప్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగము వారు శుక్రవారం “ఇమేజ్ ప్రాసెసింగ్ అండ్ కంప్యూటర్ విషన్” అంశంపై హాండ్స్ ఆన్ వర్క్ షాప్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని డాక్టర్ అంబెడ్కర్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నందు అసిస్టెంట్ ప్రొఫె సరుగా పనిచేస్తున్న డాక్టర్ బి.మధు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇమేజ్ ప్రాసెసింగ్ నందు ఇమేజ్(చిత్రాలు)ల పరామి తులు లక్షణాలను ట్యూన్ చేయడం ద్వారా ఇమేజ్ లను మెరుగుపరచవచ్చన్నారు.ఇమేజ్ ప్రాసె సింగ్ అనేది కంప్యూటర్ విజన్ యొక్క ఉపసమితి అని అన్నారు.గత కొన్ని సంవత్సరాలలో వివిధ సాంకేతిక రంగాలపై లోతైన అభ్యాసం ద్వారా పరిశోధనలలో నూతన అధ్యయనాలను కనుగొం టున్నామని,సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు,బయోమెట్రిక్స్ మరియు ఫేషియల్ రికగ్నిషన్ అన్నీ పనిచేయ డానికి కంప్యూటర్ దృష్టిపై ఆధారపడతా యన్నారు.కంప్యూటర్ దృష్టిలో ప్రధాన అంశం ఇమేజ్ ప్రాసెసింగ్ అని అన్నారు.ఇమేజ్ ప్రాసెసింగ్ అనేది ఇమేజ్‌ని డిజిటల్ రూపంలోకి మార్చడం దాని నుండి కొంత ఉపయోగకరమైన సమాచారాన్ని పొందడానికి నిర్దిష్ట కార్యకలా పాలను నిర్వహించడమన్నారు. డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్,ప్యాటర్న్ రికగ్నిషన్, మెషిన్ లెర్నింగ్ మరియు కంప్యూటర్ గ్రాఫిక్స్‌ను కలిపే సాంకేతిక తలు ఇందులో ఉన్నాయని, విద్యార్థులు వాటి పై దృష్టి పెట్టాలన్నారు.ఈ రోజు మనం ఉపయో గించే ఇమేజ్ ప్రాసెసింగ్ యొక్క అత్యంత సాధారణ అప్లికేషన్‌లలో ఒకటి ఫేస్ డిటెక్షన్.ఇది లోతైన అభ్యాస అల్గారిథమ్‌లను అనుసరిస్తుంద న్నారు.ఇక్కడ యంత్రం ముఖం యొక్క ఆకారం, కళ్ళ మధ్య దూరం మొదలైన మానవ ముఖాల యొక్క నిర్దిష్ట లక్షణాలతో పై ఆధారపడి ఉంటుం దన్నారు.ఫేస్ డిటెక్షన్ అనేది సెక్యూరిటీ, బయోమెట్రిక్స్ ఈరోజుల్లో చాలా సోషల్ మీడియా యాప్‌లలోఅందుబాటులోఉన్న ఫిల్టర్‌లలో ఉపయో గించే ఒక ముఖ్యమైన అంశమన్నారు. విద్యార్థులు ఈ నూతన టెక్నాలజీపై అవగహన పెంచుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో కలశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ కుసుమ,కన్వీనర్ బి.విద్యాశ్రీ పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లికి విశేష పూజలు



**కేవీ పల్లి మేజర్ న్యూస్ :** మండలంలో గర్నిమిట్ట గ్రామంలో వెలిసిన గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ గర్నిమిట్ట ఎల్లమ్మ తల్లికి కార్తీకమాసం శుక్రవారం నాగల చవితిసందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం తీర్థ ప్రసాదాలు అందజేశారు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పిలిస్తే పలికే మహామాన్విత అమ్మవారుగా పేరుగాంచిన ఎల్లమ్మ తల్లి అంటే మండలం తో పాటు జిల్లా ఇతర రాష్ట్రాల నుంచి అమ్మవారి దర్శనం కోసం వస్తుంటారు శుక్రవారం అమ్మవారి ఆలయంలో దీపాలు వెలిగించి అమ్మవారిని దర్శించుకున్న మొక్కలు తీర్చుకున్నారు



## సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు , ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత , స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు.జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## డిసెంబర్ 21 నాటికి 4 వేల ఇళ్లు పూర్తిచేయాలి :ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** జగనన్నా కాలనీలలో డిసెంబర్21 నాటికి 4వేల ఇళ్లు పూర్తిచేయాలని శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో శుక్రవారం హౌసింగ్ అధికారులు, మెప్మా సిబ్బంది, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 21 ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనేక కార్యక్రమాలు పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే సందర్భములో జగనన్నా కాలనీ బొల్లారం లేఔట్, సోమలవారిపల్లె లేఔట్, మినాపురం లేఔట్లలలో 4వేల ఇళ్లు పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లు సంసిద్ధం కావాలని తెలిపారు. గత ప్రభుత్వం చంద్రబాబు హయాంలో ఒక్క ఇళ్లు కూడ పేదలకు నిర్మించి ఇవ్వలేదని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రొద్దుటూరులో రూ.1000కోట్లు ఖర్చుచేసి పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, హౌసింగ్ డీఈ కృష్ణయ్య, ఏఈ వెంకటేశ్వర్లు, మెప్మా అధికారిణి కెజియాజాస్మిన్, కాంట్రాక్టర్లు, కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, డీలర్ అంజి, పోసా భాస్కర్, మీగడ చంద్ర, అనిల్, కమల్ భాష, జిలాని భాష,సత్యం, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గీత ఆశ్రమంలో తాళాల హరిభజన కార్యక్రమం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక పట్టణంలోని గాంధీ రోడ్ లోని శ్రీకృష్ణ గీతాశ్రమంలో నిర్వహిస్తున్న నామా ఎరుకలయ్య స్వామి ఆరాధనోత్సవాలలో భాగంగా శుక్రవారం తాళాల హరిభజన కార్యక్రమం శ్రీ భుతిరి భక్తి ఛానల్ వారి అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సరిగమ ఫేమ్ పార్వతి పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక శ్రీ విజయేశ్వరి వృద్ధాశ్రమం నందు అన్నప్రసాద వితరణ చేశారు.

# రైలు కింద పడి వ్యక్తి బలవన్మరణం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఒంటరి జీవితంపై విరక్తితో ఓ వ్యక్తి రైలు కింద పడి బలవన్మరణం చెందిన విషాదకర సంఘటన శుక్రవారం సాయంత్రం బి.కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి కదిరి రైల్వే ఎస్సై రహీం కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మదనపల్లి నియోజకవర్గంలోని నిమ్మనపల్లి మండలం, భూములగడ్డ- వలసపల్లికి సమీపంలోని అడవి వద్ద కాపురం ఉంటున్న బూరగమంద మల్లయ్య కొడుకు రామాంజులు(55) భార్య కనక విడిపోవడంతో మూడేళ్లుగా ఒంటరి జీవితం సాగిస్తూన్నాడు. ఈ క్రమంలో బి.కొత్తకోట మండలం, గోళ్ళతోపులో టెంటు వేసుకుని సమీపంలోని అడవుల్లో వనమూలికలు సేకరించి, విక్రయాలు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. భార్య పిల్లలు విడిపోయి, చెంతకు చీరకపోవడంతో తీవ్ర మనస్తపం చెందాడు. ఒంటరి జీవితంపై విరక్తి చెందిన రామాంజులు గోళ్ళతోపుకు సమీపంలోని రైలు పట్టాలమీదకు వెళ్లి ఎదురు వస్తున్నా రైలు కిందపడి బలవన్మరణం చెందాడు. సమాచారం అందుకున్న కదిరి రైల్వే ఎస్ఐ రహీం ఘటన స్థలానికి స్థానికుల సమాచారంతో చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రుల్లోని మారుతుడికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఏబీవీపీ నగర నూతన కమిటీ ఎన్నిక- కార్యదర్శిగా ప్రసాద్ సహాయ కార్యదర్శులుగా నందు కార్తీక్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హైస్కూల్లో నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా పెంచలయ్య మరియు కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా రూపురేఖలు మార్చి విద్య వ్యవస్థను సర్వ నాశనం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు అనేక సంస్కరణలు తీసుకోవాల్సిన సమయంలో అనేక కొత్త కొత్త జీవోలు తీసుకొని వచ్చి విద్యార్థులను విద్యకు దూరం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు విశ్వవిద్యాలయాల వీసీలను వైయస్సార్ ఏజెంట్లుగా మార్చిన ఘనత ఈ ముఖ్యమంత్రి కే దక్కిందని అన్నారు.అనంతరం నూతన కమిటీని ప్రకటించారు, నగర కార్యదర్శిగా ప్రసాద్, నగర సహ కార్యదర్శులుగా నందు, కార్తీక్ నగర సోషల్ మీడియా కన్వీనర్ గా రోహిత్,ఎస్.ఎఫ్.డి కన్వీనర్ గా కార్తీక్, ఎస్.ఎఫ్.ఎస్ కన్వీనర్ గా నాయిబ్ రసూల్, నగర కార్యవర్గ సభ్యులుగా వెంకటేష్, సింగరయ్య,సింహాద్రి, ధర్మ గవర్నమెంట్ కళాశాల ప్రెసిడెంట్ గా నవీన్,కళాశాల కో ప్రెసిడెంట్ గా అఖిల్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమణ,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు





**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మద్యం మత్తులో బైకును నడిపి ఎదురుగా వస్తున్న మరో బైకును ఢీకొనడంతో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం రాత్రి రామసముద్రం మండలంలో జరిగిన ఘటనపై ఎస్ఐ చంద్రశేఖర్, బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రామసముద్రం మండలంలోని ఉలపాడు గ్రామం, నరసాపురానికి చెందిన దంపతులు వెంకటేష్, రత్నమ్మలు కూలి పనులకు వెళ్లి సాయంకాలం పని ముగించుకుని బైకులో స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని ములబాగల్ - కురుజల రోడ్డులో మద్యం మతిలో బైక్ నడుపుతూ వేగంగా వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన దంపతులను 108 సిబ్బంది చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు దంపతులకు మెరుగైన వైద్యం అందించి వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది

## మోటారు బైకును డీ నువ్వు కొన్న బస్సు, వ్యక్తికి స్వల్ప గాయాలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో ప్రధాన రహదారి పై మోటారు బైకును బస్సు ఢీకొనడంతో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి.పెద్దగా ప్రమాదం జరగకు పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఓబులవారిపల్లి పోలీసుల కథనం మేరకు బీపీ రాచపల్లి కొత్తపల్లికి చెందిన ఈశ్వరయ్య (44) రాయచోటికి వెళుతుండగా రెడ్డిపల్లి దాబా వద్ద తిరుపతి - కడప ప్రధాన రహదారి నుంచి జమ్మలమడుగు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మోటార్ బై నుజ్జునుజ్జు అయింది. ఓబులవారిపల్లి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి..!

దువ్వూరు, మేజర్ న్యూస్: కర్నూలు -కడప జాతీయ రహదారిలోని మండల పరిధిలోని చింతకుంట గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఇతను గత రాత్రి చింతకుంట గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి గురి అయ్యాయన్నారు . చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించగా శుక్రవారం తెల్లవారుజామున రిమ్స్ హాస్పిటల్ నందు చనిపోవడం జరిగింది. ఇతని మృతదేహం కూడా రిమ్స్ హాస్పిటల్ నందు ఉందన్నారు. ఇతనిని గుర్తుపట్టిన వ్యక్తులు ఎవరైనా ఉంటే ఆ సమాచారాన్ని దువ్వూరు ఎస్ఐ ని సంప్రదించాలని ఆయన కోరారు. మిగతా వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్ 9121100622 సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

